



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 18 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ మంగళవారం 24 సెప్టెంబర్ 2024 పేజీలు : 12 వెల : 2/-


## భరతుడిలా.. సీఎంగా ఆతిశీ బాధ్యతలు



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** దేశంలో ఇప్పటివరకు 16 మంది మహిళలు ఆయా రాష్ట్రాలకు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు 16 మంది మహిళలు ఆయా రాష్ట్రాలకు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. వీరిలో రబ్రీదేవి నుంచి మాయావతి, జయలలిత వరకు ఎందరో కీలక నాయకులుగా వ్యవహరించారు. మెహబూబా ముఫ్తీ సైతం కశ్మీర్

**మిగతా 2లో..**

## నాడు రిజెక్ట్.. నేడు హవా..



**వాషింగ్టన్ :** ఒకప్పుడు మనల్ని కాదన్నవారే పిలిచి మరీ రెడ్ కార్పెట్ వేస్తే.. ఒకప్పుడు మనల్ని పక్కనపెట్టినవారే పట్టాభిషేకం చేస్తే.. ఒకప్పుడు నిందలు వేసినవారే ఇప్పుడు నువ్వే గొప్ప అని కొనియాడుతుంటే...? 20 ఏళ్ల కిందట మోదీకి వీసా నిరాకరించిన అగ్ర రాజ్యం ఇప్పుడు ఆయనకు సాగిలపడుతోంది. మరీ ముఖ్యంగా ఎన్నికల ముంగిట మోదీని పిలిచి మరీ ఆకాశానికి ఎత్తేస్తోంది. గతంలోలాగే సరిగ్గా ఎన్నికల సమయంలో

**మిగతా 2లో..**

## సుప్రీం కోర్టుకు లడ్డూ ఇష్యూ



ఏపీతో పాటు దేశాన్ని అట్టుడికిస్తున్న శ్రీవారి లడ్డుల ఇష్యూ ఇపుడు సుప్రీం కోర్టుకు చేరింది. కల్తీ నెయ్యితో లడ్డూలను తయారు చేశారు అంటూ చంద్రబాబు ముఖ్యమంత్రి హోదాలో ఇటీవల చేసిన సంచలన ప్రకటన ప్రపంచంలోని హిందువులలో కలవరం రేపింది. ఆ మీదట ఈ బాణాలు అన్నీ సూటిగా వెళ్ళి వైసీపీని తాకాయి. ఇక జగన్ చూస్తే ప్రధాని నరేంద్ర మోదీ ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని కోరుతూ

**మిగతా 2లో..**

## టిటిడిలో అన్యమతస్తుల ఉద్యోగులను వేరే శాఖలకు బదిలీలు చెయ్యాలి

**టీటీడీ అపవిత్రం చేసిన గత ప్రభుత్వ పాలకులు,అధికారులపై న్యాయపరమైన శిక్షలు అమలు చెయ్యాలి**

**పవన్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా కంకణ దీక్ష**



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం కొంతమూరు గ్రామంలో చింతచెట్టు సెంటర్ వద్ద షణ్ముఖపీఠం స్కందస్వామి ఆధ్వర్యంలో తెలుగుదేశం,జనసేన, బీజేపీ హిందువులు సంయుక్తంగా తిరుమల స్వామివారి లడ్డూ తయారీ లో జంతువుల నుంచి వచ్చే కొవ్వును, చేప నూనె వంటి చెడు పదార్ధాలను లడ్డు తయారీలో ఉపయోగించి తిరుమలను అపవిత్రం చేసిన

# తిరుమల లడ్డూపై సిట్



దీని మీద సీబీఐ విచారణ జరిపించాలని కాంగ్రెస్ వైసీపీ డిమాండ్ చేస్తున్నాయి.

**త్వరలో అన్నీ తేలుస్తాం ముఖ్యమంత్రి చంద్రబాబు**

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** తిరుమలలోని లడ్డూ ప్రసాదం కల్తీ నెయ్యితో తయారు చేశారు అందులో జంతువుల కొవ్వుని కలిపారు అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆరోపణలు చేసిన నేపథ్యంలో గత నాలుగైదు రోజులుగా వివాదం రగులుతోంది దానికి ఒక లాజికల్ ఎండ్ అన్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వం ఐజీ స్థాయి అధికారితో మొత్తం వ్యవహారాన్ని విచారించేందుకు సిట్ ని నియమిస్తున్నట్లుగా పేర్కొంది. సిట్ ద్వారా మొత్తం తిరుమలలో గత అయిదేళ్ళలో జరిగిన అపచారాలు అన్నీ కూడా వెలికి తీస్తామని చంద్రబాబు మీడియాకు చెప్పడంతో లడ్డూ ఇష్యూ ఇపుడు కొత్త మలుపు తీసుకుంది. దీని మీద సీబీఐ విచారణ జరిపించాలని కాంగ్రెస్ వైసీపీ డిమాండ్ చేస్తున్నాయి. అయితే ప్రభుత్వం మాత్రం సిట్ విచారణకు ఆదేశించింది. దీంతో విపక్షాలు ఏ విధంగా రియాక్ట్ అవుతాయో చూడాల్సి ఉంది. మరో వైపు ముఖ్యమంత్రి చంద్రబాబు జగన్ మీద తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తిరుమలలో జరిగిన అపచారానికి విచారం వ్యక్తం చేయకుండా ఎదురుదాడి చేస్తారా అని మండిపడ్డారు. ప్రధానికి లేఖ రాయడమేంటి అని కూడా నిలదీశారు. అధర్మం, అన్యాయం అని ఆ లేఖలో పేర్కొనడమేంటని కూడా ప్రశ్నించారు. చేసినంతా చేసి తిరిగి విమర్శలు చేస్తున్నారు అంటే మీరు మనుషులేనా

**మిగతా 2లో..**

## లోకేష్ ఢిల్లీ పయనం



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సడెన్ గా ఢిల్లీ టూర్ పెట్టుకున్నారు. ఆయన ఢిల్లీలో ల్యాండ్ అవడమే కాదు బిజీగా గడుపుతున్నారు అని అంటున్నారు. అయితే ఈ టూర్ మాత్రం అధికారికం కాదు అని అంటున్నారు. ఇవన్నీ పక్కన పెడితే ఈ టూర్ ఆంతర్యం ఏమిటి అన్న చర్చ సాగుతోంది. నారా లోకేష్ ఢిల్లీలో కేంద్ర పెద్దలను కలుస్తారు అని అంటున్నారు. వరస భేటీలకు లోకేష్ షెడ్యూల్ రూపొందించుకున్నారు అని అంటున్నారు. ఇదిలా ఉంటే కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం టీడీపీ కీలకమైన భాగస్వామిగా

**మిగతా 2లో..**

## జగన్‌ని బ్లేం చేయడం లేదు... కానీ

**ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** తిరుమల తిరుపతిలో అనేక అక్రమాలు గడచిన అయిదేళ్లుగా చోటుచేసుకుంటే మౌనంగా ఉండడం జగన్ చేసిన తప్పు అని జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. జగన్ నియమించిన తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు అనేక అవినీతి పనులు చేస్తే ఆయన ఎందుకు వాటిని చూస్తూ ఉన్నారని ప్రశ్నించారు. తాము లడ్డూ ప్రసాదాల విషయంలో జగన్ ని బ్లేం చేయాలని అనుకోవడం లేదని పవన్ చెప్పడం విశేషం. అయితే అదే సమయంలో జగన్ టీటీడీలో ఏ రకమైన అక్రమాలు జరగలేదని చెప్పగలరా అని అన్నారు. ఆయన స్వచ్ఛంగా ఉండాలనుకుంటే ఎందుకు ఇన్ని డ్రామాలు అని ప్రశ్నించారు. ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోడీని మధ్యలోకి తీసుకుని రావాల్సిన అవసరం ఏమి ఉందని అన్నారు. టీటీడీలో గడచిన పాలక వర్గం వైసీపీ హయాంలో ఎన్నో అకృత్యాలకు పాల్పడింది అని డిప్యూటీ సీఎం అన్నారు. వాటి విషయంలో తమ ప్రభుత్వం జగన్ మాదిరిగా చూస్తూ ఊరుకోదని తప్పని సరిగా సమగ్రమైన దర్యాప్తు చేస్తామని అన్నారు. ఈ విషయంలో టీటీడీ

**మిగతా 2లో..**

## ఇండియా కూటమిలో జగన్‌కు దక్కని మద్దతు!

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**



జగన్ ఎన్నడూ లేనంతగా రాజకీయ ఆత్మ రక్షణ స్థితిలోకి వెళ్ళారు. చంద్రబాబు ఎంతటి చాణక్యుడో వైసీపీకి తెలిసి వచ్చింది అని చెప్పాలి. జగన్ ఎన్నడూ లేనంతగా రాజకీయ ఆత్మ రక్షణ స్థితిలోకి వెళ్ళారు. చంద్రబాబు ఎంతటి చాణక్యుడో వైసీపీకి తెలిసి వచ్చింది అని చెప్పాలి. ప్రతీ దానికీ జగనే కారకుడు అంటూ మూడు నెలలుగ తెగ విమర్శలు చేస్తూ వచ్చిన చంద్రబాబు అత్యంత సున్నితమైన అంశంగా ఉన్న శ్రీ వారి లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని చేసిన ఆరోపణలతో వైసీపీ షేక్ అయిపోయింది. దాని నుంచి ఎలా బయటపడాలో కూడా అర్ధం కాని పరిస్థితి. వైసీపీ ఇలా పవిత్రమైన తిరుమలలో అపచారం చేసిందని టీడీపీ కూటమి ఒంటి కాలి మీద దండెత్తి వస్తూంటే జగన్ తప్ప మరొకరు ఎవరూ జవాబు చెప్పేందుకు లేకపోవడం విచిత్రమే. జగన్ ఏరి కోరి నియమించిన మాజీ టీటీడీ అధికారి ధర్మారెడ్డి ఎక్కడ ఉన్నారో తెలియదు. అలాగే మొదటి రెండు రోజులు మీడియా ముందుకు వచ్చిన వైవీ సుబ్బారెడ్డి కూడా సైలెంట్ అయ్యారు. మొత్తం వ్యవహారం జగన్ కే ఉచ్చు బిగిస్తోంది. ఇది కోట్లాది మంది భక్తుల మనోభావాలకు సంబంధించినది. ఇందులో నిజానిజాల వరకూ ఎవరూ ఆగరు. జరిగింది తప్పు అనే

**మిగతా 2లో..**

## చేసిన తప్పులు దీక్షతో సరి



**దాసుని తప్పులు దండంతో సరి అని పాత సామెత. చేసిన తప్పులు దీక్షతో సరి అన్నది కొత్త సామెత**

కాకినాడ రూరల్, **విశ్వంవాయిస్ న్యూస్ :** దాసుని తప్పులు దండంతో సరి అని పాత సామెత. చేసిన తప్పులు దీక్షతో సరి అన్నది కొత్త సామెత. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఇదే రూట్ లో వెళ్తున్నారు. ఆయన ఆవేశాన్ని అణచుకోలేకపోయారు. వైద్యుని మీద దాడి చేశారని ఆరోపణలు వచ్చాయి. అంతే ఆ ఆవేశం అణచుకోవడానికి ఆయన దీక్షను

**మిగతా 2లో..**

## ప్రజల కోసం వినూత్న నిర్ణయం

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గతంలో ఆధార్ పేరిట కార్డులను తీసుకొచ్చింది. దేశవ్యాప్తంగా ప్రతీ దానికి ఆధార్ కార్డును లింక్ చేశారు. ప్రతీ పథకానికీ ఆధార్‌తోనే ముడిపెట్టారు. ఇప్పుడు మన జీవితానికి అదే పెద్ద ఐడెంటిటి అయిపోయింది. ఇప్పుడు ఏ చిన్న పనికి అయినా ఆధార్ ప్రామాణికంగా మారింది. ఆధార్ లేనిదే ఏ పని కూడా అవ్వదు. తెలంగాణ రాష్ట్రంలో పది నెలల క్రితం రేవంత్ రెడ్డి

**మిగతా 2లో..**

(మొదటిపేజీ తరువాయి)

## భరతుడిలా.. సీఎంగా ఆతిశీ బాధ్యతలు

సీఎంగా పనిచేశారు. ఉమా భారతి కొద్ది కాలమే అయినా 20 ఏళ్ల కిందటనే మధ్యప్రదేశ్ వంటి పెద్ద రాష్ట్రానికి సీఎం అయ్యారు. ఇప్పుడు 17వ మహిళా ముఖ్యమంత్రిగా ఆతిశీ ఢిల్లీ పీఠంపై కూర్చున్నారు. ఢిల్లీ మద్యం స్కాంలో అరెస్టయి జైలు జీవితం గడిపి వచ్చిన కేజ్రీవాల్ పదవికి రాజీనామా చేయడంతో ఆ బాధ్యతల్లోకి ఆతిశీ వచ్చారు. పార్టీకి ఎంతో విధేయురాలైన ఆమె తన ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆతిశీ తీసుకున్న నిర్ణయం సర్వత్రా చర్చనీయం అవుతోంది. భరతుడిలా.. అన్నపై గౌరవంతో.. రాజ్యానికి రాజుగా నియమితుడైనా.. రామాయణంలో భరతుడు అన్న శ్రీరాముడి పాదుకలను పీఠంపై ఉంచి పాలన సాగించాడు. ఇప్పుడు సీఎం ఆతిశీ తన కుర్చీ పక్కన కేజ్రీవాల్ కుర్చీని ఖాళీగా ఉంచి పదవీ బాధ్యతలు చేపట్టారు. కేజ్రీపై తనకున్న గౌరవాన్ని ఈ విధంగా చాటుకున్నారు. ఆయన కోసం పక్కన కుర్చీని ఖాళీగా ఉంచి, తాను వేరే సీట్లో కూర్చుని బాధ్యతలు చేపట్టారు. ఇదే సమయంలో రామాయణంలోని ఓ సందర్భాన్ని కూడా ప్రస్తావించారు. నేనిప్పుడు రామాయణంలో భరతుడిలాంటి పరిస్థితుల్లోనే ఉన్నా. రాముడు వనవాసానికి వెళ్లిన సమయంలో భరతుడు పాలన సాగించారు. కానీ, సింహాసనంపై రాముడి పాదుకలు ఉంచి రాజ్యాన్ని ఏలారు. ఈ కుర్చీ కేజ్రీవాల్ ది. నాలుగు నెలల తర్వాత జరిగే ఎన్నికల్లో మళ్లీ ఆయన అధికారం చేపడతారని నమ్ముతున్నా" అని వ్యాఖ్యానించారు. ఆయన తిరిగివచ్చేవరకు ఈ కుర్చీ ఇక్కడే ఉంటుందని కూడా ప్రకటించారు. ఢిల్లీ శాసన సభకు వచ్చే ఫిబ్రవరిలోగా ఎన్నికలు జరగాల్సి ఉంది. అయితే, మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికలను కూడా కలిపి నవంబరులో నిర్వహిస్తారనే ఊహాగానాలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆతిశీ మహా అయితే 2 నెలలు సీఎంగా ఉంటారు. లేదంటే ఫిబ్రవరి వరకు కొనసాగుతారు.

## నాడు రిజెక్ట్.. నేడు హవా..

మోదీని తమ దేశానికి ఆహ్వానించింది అమెరికా ప్రభుత్వం. ఈ నేపథ్యంలో వరుస కార్యక్రమాలతో ఆయన బిజీబిజీగా గడుపుతున్నారు. క్వాడ్ సదస్సు, ఎన్ఆర్ఐలతో సమావేశాలకు హాజరవుతూ తీరిక లేకుండా ఉన్నారు. ఇదే సమయంలో దిగ్గజ టెక్ కంపెనీల సీఈవోలతో రౌండ్‌టేబుల్ భేటీలో పాల్గొన్నారు. న్యూయార్క్ లో మసాచుసెట్స్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటీ) స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ దీనిని నిర్వహించింది. భారతీయ సీఈవో దిగ్గజాలతో 'మేడ్ బై ఇండియా' మోదీ ప్రభుత్వం వచ్చాక మేకిన్ ఇండియా నినాదం ఇచ్చిన సంగతి తెలిసిందే. దీనికితగ్గట్లే ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. ఇప్పుడు 'మేడ్ బై ఇండియా' అంటూ మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. కాగా, కొన్నేళ్లుగా ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలకు భారతీయులు సీఈవోలుగా బాధ్యతలు చేపడుతున్నారు. వీరిలో గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్, అడోబ్ సీఈవో శంతను నారాయణ్, ఎన్విడియా సీఈవో జెన్‌సెన్ హాంగ్ వంటి వారున్నారు. మొత్తం 15 కంపెనీల సీఈవోలు మోదీతో సమావేశంలో పాల్గొన్నారంటేనే ఇంతమంది భారతీయులు సీఈవోలు అయ్యారా? అనిపిస్తుంటుంది. కొత్త టెక్నాలజీ, సరికొత్త ఆవిష్కరణల రంగాలకు చెందిన వీరందరితో చర్చలు ఫలప్రదం అయ్యాయంటూ మోదీ ట్వీట్ చేశారు. పురాతన వస్తువులు తిరిగొచ్చాయ్.. మోదీ అమెరికా పర్యటనలో మరో కీలక అంశం.. పురాతన వస్తువుల అప్పగింత. 297 వస్తువులును అమెరికా భారత్ కు తిరిగి ఇచ్చింది. దీనిని సాంస్కృతిక ఆస్తుల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ముఖ్యమైన మైలురాయిగా అభివర్ణిస్తున్నారు.

## సుప్రీం కోర్టుకు లడ్డూ ఇష్యూ

లేఖ రాశారు. ఇక టీటీడీకి నాలుగేళ్ల పాటు చైర్మన్ గా పని చేసిన వైవీ సుబ్బారెడ్డి అయితే సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తిరుమల శ్రీవారి ఆలయంలో ఎలాంటి అపచారాలు జరగకపోయినా చంద్రబాబు పనిగట్టుకుని ఆలయ ప్రతిష్ట దెబ్బ తీసేలా నిరాధార ఆరోపణలు చేస్తున్నారు అని వైవీ తన పిటిషన్ లో ఆరోపించారు. అంతే కాదు శ్రీవారి లడ్డూలో కల్తీ జరిగింది అన్న ఆరోపణల మీద సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జితో కానీ నిపుణులతో కానీ పూర్తి విచారణ జరిపించాలని అలాగే ఈ విషయంలో తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు ఇక మాజీ ఎంపీ బీజేపీ నాయకుడు సుబ్రహ్మణ్య స్వామి అయితే బాబు మీద సుప్రీం కోర్టుకు వెళ్ళారు. బాబు చేసిన లడ్డూ వ్యాఖ్యలు అన్నీ ఆధారం లేనివి అని స్వామి అంటున్నారు. అందుకే దీని మీద న్యాయ స్థానం జోక్యం చేసుకుని విచారణ చేపట్టాలని కోరారు. ఇలా ఒకే సమయంలో ఇద్దరూ సుప్రీం కోర్టుకు వెళ్ళడంతో లడ్డూ ఇష్యూ అత్యున్నత న్యాయ స్థానం పరిధిలోకి వెళ్ళింది. సుప్రీం కోర్టు ఈ విషయంలో ఏ నిర్ణయం తీసుకుంటుంది అన్నది ఉత్కంఠను రేకెత్తిస్తోంది. మరో వైపు రోజు రోజుకీ బదనాం అవుతున్న వైసీపీ కోర్టు ద్వారానే న్యాయ విచారణతోనే దీనిని ఫుల్ స్టాప్ పెట్టాల్సి ఉందని భావిస్తోంది.

## బదిలీలు చెయ్యాలి

గత ప్రభుత్వ పాలకులు అధికారులు మీద వెంటనే న్యాయపరమైన శిక్షలు విధించాలని హిందువులు అందరూ నిరసనగా ధర్నా చేసి ప్రస్తుత ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని, అలాగే దేవాదాయ ధర్మదాయ శాఖ లో ఎవరైతే అన్యమతస్తులు ఉద్యోగాలు చేస్తున్నారో వారందరిని కూడా వెంటనే వేరే శాఖలకి బదిలీలు చేసి హిందువులను మాత్రమే హిందూ దేవాదాయ ధర్మదాయ శాఖలో ఉంచి హిందూ ధర్మాన్ని కాపాడుతూ హిందువులకు మాత్రమే ఎండోమెంట్లో అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం జీవో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. అలాగే ఈ విషయాలని వెలుగులోకి తీసుకువచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలుపుతూ పవన్ చేపట్టిన ప్రాయచ్చిత్త దీక్షకు మద్దతుగా కొంతమూరు షణ్ముఖపీఠం నందు కంకణ దీక్ష చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జే సత్యశ్రీనివాస్,ఎస్ఎస్ఎఫ్ కె శ్రీనివాస్,ఎస్ ఎస్ ఎఫ్ మల్లేశ్వరరావు, దండమూడి తేజ,తాడేపల్లి నాగరాజు, పామర్తి నాగరాజు,జె మోహన్ కామేష్,ఎం రవికుమార్,డి జె దుర్గ, చక్రరావు,అప్పలకొండ,పి కాసులమ్మ, జి శారద,కే శ్రావ్య,బి లక్ష్మీ,అర్ శ్రీలక్ష్మీ,ఎ పోశమ్మ,ఎం రాఘవ తదితరులు పాల్గన్నారు

## పయనం

ఉన్న సంగతి తెలిసిందే. టీడీపీ లేకపోతే కేంద్ర ప్రభుత్వం మనుగడ కూడా ప్రశ్నార్ధకమే అని కూడా అంటున్నారు. ఈ క్రమంలో టీడీపీకి ఎంతో విలువ గౌరవాన్ని కేంద్రం ఇస్తోంది. ఈ నేపథ్యంలో లోకేష్ ఢిల్లీ టూర్ లో కేంద్ర పెద్దలతో ఏమి మాట్లాడుతారు, ఏ విషయాల మీద ఆయన చర్చిస్తారు అన్నది కూడా అంతా ఆసక్తిగా చూస్తున్నారు. అయితే ఏపీలో నామినేటెడ్ పదవుల పంపిణీ విషయంలో బీజేపీ కేంద్ర పెద్దలతో లోకేష్ చర్చిస్తారు అని అంటున్నారు. అంతే కాదు రాజ్యసభ ఎమ్మెల్సీ, ఇతర నామినేటెడ్ పదవుల భర్తీ విషయంలో కూడా కేంద్ర పెద్దల అభిప్రాయాలను ఆయన తెలుసుకుంటారు అని అంటున్నారు. ఇవన్నీ పక్కన పెడితే ఏపీలో లడ్డూ ప్రసాదం పెద్ద ఇష్యూగా మారింది. దాంతో ఈ విషయం మీద కేంద్ర పెద్దలకు వివరించేందుకు లోకేష్ ఢిల్లీ టూర్ పెట్టుకునారా అన్న చర్చ కూడా వస్తోంది.

## తిరుమల లడ్డూపై

అని పరుష పదజాలంతో బాబు ప్రశ్నించారు. శ్రీవారి మహా ప్రసాదాన్ని గత పాలకులు అపవిత్రం చేశారని అన్నారు. ఏకంగా ఐదేళ్లపాటు రాజకీయ పునరావాస కేంద్రంగా టీటీడీని మార్చారని ఆయన విమర్శించారు. కోటానుకోట్ల భక్తుల మనోభావాలకు వాళ్లు విలువ నివ్వలేదు సరికదా ఆచారాలను పూర్తి స్థాయిలో మంటగలిపారు అని అన్నారు. తిరుమల లడ్డూ విషయంలో చోటు చేసుకున్న అపచారాలు చూసి కోట్ల మంది ప్రజల గుండెమండుతోందబి బాబు అన్నారు. అందుకే ఆగమ సలహాదారుల సూచన మేరకు తిరుమలలో శాంతి హెూమం చేపడుతున్నామని అన్నారు. ఆగమ సలహా మండలి సభ్యులు సూచన మేరకు శ్రీవారి ఆలయంలో శాంతిహెూమం, పంచగవ్య ప్రోక్షణ చేస్తారని చంద్రబాబు తెలిపారు. ఇదిలా ఉండగా గతంలో వైఎస్సార్ ఏడు కొండలు ఎందుకు రెండు కొండలు చాలు అన్నప్పుడు నాడు నేను పోరాడాను అని బాబు గుర్తు చేశారు. అలాంటిది పవిత్రమైన పుణ్యక్షేత్రంలో గత ఐదేళ్లు అపవిత్ర కార్యక్రమాలు, రాజకీయ నాయకులకు పునరావాసం కల్పించారని బాబు ఆరోపించారు. అన్యమతస్తులను టీటీడీ బోర్డు చైర్మన్లుగా పెట్టారని అన్నారు. ఇవన్నీ తాను సీఎంగా కాదు భక్తుడిగా చెబుతున్నా అని బాబు అన్నారు. శ్రీ వెంకటేశ్వరస్వామి ప్రసాదానికి ఒక ప్రత్యేకత ఉంటుందని చెప్పిన ఆయన గత మూడు వందల ఏళ్లుగా ఈ లడ్డు తయారు చేసే విధానం, అందులో వాడే పోషకాలు ఎంతో క్వాలిటీగా ఉంటాయని అన్నారు తిరుపతి ప్రసాదంలో నాణ్యత లేదు అనేది ప్రసాదం తిన్న ప్రతి ఒక్కరూ చెప్పారని అన్నారు. రిజల్ట్ నెంబర్ 1లో ఎస్.వాల్యూ 86.62 ఉంది. కానీ ఉండాల్సింది 98.05 నుండి 101.95 అని బాబు అన్నారు. . దీనికి కారణం ఆలివ్, సోయాబీన్, సన్ ఫ్లవర్, ఫిష్ ఆయిల్ ఉండటం వల్ల అని ఆయన పేర్కొన్నారు. అలాగే నెంబర్ 3 లో 22.43 ఎస్ వాల్యూ ఉంది, 95.90 నుండి 104.10 ఉండాలి. ఇది రావడానికి కారణం పామాయిల్, బీఫ్ కొవ్వు ఉండడం అని చెప్పారు. ఇక నెంబర్ 4 లో ఎస్ వాల్యూ 117.42 ఉండాలి కానీ 97.96 నుండి 102.04 ఉంది. దీనికి కారణం పంది కొవ్వు ఉండటం అని బాబు విశ్లేషించారు. ఇవన్నీ చూశాక ఈవో నోటీసు ఇచ్చి నెయ్యి సప్లై చేసే డైరీని బ్లాక్ లిస్టులో పెట్టారని ఆయన అన్నారు. మొత్తానికి చూస్తే చంద్రబాబు చెప్పేది ఏంటి అంటే జగన్ హయాంలో సరిగ్గా క్వాలిటీ టెస్టులు చేయించలేదని దాని ఫలితంగా శ్రీవారి ప్రసాదంలో కల్తీ జరిగిందని. దీని మీద సిట్ విచారణలఒ ఏమి తేలుతుందో చూడాల్సి ఉంది. అదే విధంగా వైసీపీ హైకోర్టులో వేసిన పిటిషన్ మీద ఏ రకమైన తీర్పు వస్తుందో చూడాల్సి ఉంది.

## చేయడం లేదు... కానీ

ఆస్తులను కాపాడుకుంటామని అన్నారు. జగన్ తప్పు చేసిన వారిని ఎందుకు కాపాడుతున్నారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు శ్రీవాణి ట్రస్ట్ పేరుతో ఎంతో సొమ్ము చేతులు మారిందని పవన్ ఆరోపించారు. అలాగే ఉపచరాలలో సైతం అపచారాలు జరిగాయని అన్నారు. ఇంత జరిగినా ఏమీ జరగలేదు అని అంటే ఎలా అని అన్నారు. సీబీఐ విచారణ కావాలి అని అంటున్నారు కానీ సిట్ దర్యాప్తుతోనే ఎన్నో విషయాలు వెల్లడి అవుతాయని అన్నారు. తాము దోషుల మీద తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని పవన్ స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా పవన్ ప్రాయాశ్చిత్త దీక్షలో ప్రస్తుతం ఉన్నారు. శ్రీవారి ఆలయంలో అనేక తప్పులు జరిగాయని దానిని ప్రాయాశ్చిత్తంగానే ఈ దీక్ష అన్నారు. మొత్తానికి చూస్తే పవన్ కళ్యాణ్ కచ్చితమైన వైఖరిని తీసుకుని ఈ విషయంలో ముందుకు సాగుతున్నారు. అదే సమయంలో ఆయన జగన్ ని బ్లేం చేయలేను అనడం కూడా విశేషంగానే ఉంది. ఆయన ఆలోచనల మేరకు సీఎం ఈ విషయంలో డైరెక్ట్ గా ఇన్వాల్వ్ అవరు అని ఉండి ఉండొచ్చు. అయితే పవన్ అంటున్నది ఏంటి అంటే తన ఆధ్వర్యంలో నియమించిన టీటీడీ బోర్డు ఎలా పనిచేస్తుందో చూసుకోవాలిన బాధ్యత ఉండాలి కదా అని. ఇక ఇంత జరిగినా తప్పు చేసిన వారిని జగన్ ఎందుకు వెనకేసుకుని వస్తున్నారు అని. ఇక్కడ తమాషా ఏంటి అంటే చంద్రబాబు జగన్ మీదనే టార్గెట్ చేసి విమర్శలు చేస్తూంటే పవన్ మాత్రం గత టీటీడీ బోర్డు దే తప్పు అని అంటున్నారు మొత్తానికి ఏపీలో రాజకీయం ఆసక్తికరంగానే ఉంది అని అనుకోవాలి.

## దక్కని మద్దతు!

అంటున్నారు దాంతో వైసీపీకి ఏమి పాలు పోక చివరికి ఎన్డీయే కూటమినే ఆశ్రయించింది. ప్రధాని నరేంద్ర మోడీకి లేఖను జగన్ రాయడం అందులో భాగమే అని అంటున్నారు. ఆ లేఖలో వాస్తవాలను బయటపెట్టాలని జగన్ కోరారు. అయితే బీజేపీకి చెందిన యువజన విభాగం బీజేవైఎం జగన్ ఇంటి ముందు ఆందోళన నిర్వహించింది. బీజేపీ నేతలు అంతా పెద్ద ఎత్తున జగన్ మీద విరుచుకు పడుతున్నారు. ఏపీలో చూస్తే కమలనాధులు గరం గరం అవుతున్నారు. మరి అదే పార్టీకి చెందిన మోడీ ఏ విధంగా వాస్తవాలు బయటకు తెస్తారు అని జగన్ అనుకుంటున్నారో అర్థం కానిదే అంటున్నారు ఈ సమయంలో ఇండియా కూటమి నుంచి వైసీపీకి మద్దతు ఏదీ లభించడంలేదు. కేవలం తృణమూల్ కాంగ్రెస్ నుంచే లభించింది. అద్ని కూడా ఆ పార్టీ ఎంపీ సాకెత్ గోఖలే మాత్రం తిరుమల లడ్డూ వివాదం ఫేక్ కావచ్చు అని అన్నారు. ఎందుకంటే కారణం చెబుతూ చంద్రబాబు కు ఉన్న హెరిటేజ్ సంస్థను ఆయన ఇందులోకి లాగారు. ఆ సంస్థ ప్రయోజనాల కోసమే ఇలా చేస్తున్నారు అని కూడా అన్నారు. హెరిటేజ్ షేర్లలో 1200 కోట్ల లాభం ఆ సంస్థకు వచ్చిందని అన్నారు. ఇక తిరుమల శ్రీవారి లడ్డూలో వాడిన నెయ్యి పైన అనుమానాలు ఉండడం అంటే ఆ ఆరోపణలు చేసిన సీఎం చంద్రబాబుకు డెయిరీ సామ్రాజ్యమే ఉందని ఆయన రెండింటికీ లింక్ పెట్టి వదిలారు. నిజానికి ఈ కోణంలో ఎవరూ రియాక్ట్ కాలేదు. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ చేసిన ఈ కామెంట్స్ మాత్రమే వైసీపీకి కొంత మద్దతుగా ఉన్నాయి. కాంగ్రెస్ సహా అనేక పార్టీలు ఇది తప్పు అనే అంటున్నాయి. విచారణను కోరుతున్నాయి. ఇక రాహుల్ గాంధీ అయితే అధికారులు తప్పు చేసి ఉండొచ్చు అని అంటున్నారు. దానికి రాజకీయంగా ఆయన ఎక్కడా ముందుకు తేలేదు. అది ఒకింత ఊరట అనుకోవాలి. ఏది ఏమైనా తిరుమల శ్రీవారి లడ్డూ అంటేనే బలమైన సెంటిమెంట్. దాంతో హిందువుల మనోభావాలకు అనుగుణంగానే ఎవరైనా రియాక్టు కావాల్సిందే. అయితే వామపక్షాలు ఈ విషయంలో నిజాలు తేల్చమని అంటున్నాయి తప్ప రాజకీయ విమర్శలు చేయడం లేదు. మొత్తానికి చూస్తే మాత్రం ఇండియా కూటమి వైపు నుంచి వైసీపీకి మద్దతు అయితే దక్కడంలేదు. %ూశ్రీంశీ =ఝః% - నా కుటుంబం నాశనం అవుతుంది...భూమన సంచలనం అదే సమయంలో ఎన్డీయేలో పెద్దన్న అయిన బీజేపీని వైసీపీ నిజాలు నిగ్గు తేల్చమని కోరడం అంటే రాజకీయంగా వైసీపీ వ్యూహం ఏమిటి అన్నది కూడా అర్థం కావడం లేదు అని అంటున్నారు. ఈ విషయంలో వైసీపీకి మిగిలి ఉన్న మార్గం న్యాయ విచారణ మాత్రమే అని అంటున్నారు. అలా చేస్తేనే అనేక విషయాలు వెలుగు చూస్తాయని అంటున్నారు. అది కాకుండా సీబీఐ కోరినా అది సెంట్రల్ ఏజెన్సీ. అది ఏమి చెప్పినా వైసీపీకి అనుమానాలు ఉండనే ఉంటాయని అంటున్నారు. మొత్తానికి చూస్తే వైసీపీ ఏపీలోనే కాదు జాతీయ స్థాయిలోనూ ఒంటరి అయిందా అన్న చర్చ అయితే వస్తోంది.

## చేసిన తప్పులు దీక్షతో సరి

చేపడుతున్నారు. సోమవారం ఉదయం పది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల దాకా ఆయన దీక్ష చేయబోతున్నారు ఆ విషయం ఆయనే ప్రకటించారు. తాను చేసిన తప్పుకు ఈ దీక్షతో ప్రాయశ్చిత్తం చేసుకున్నట్లుగా చెప్పారు. నిజమే ప్రాయశ్చిత్తం కంటే వేరేది ఏదీలేదు. దాని కంటే పరిహారం కూడా మరొకటి లేదు. ఆవేశాన్ని అణచేది దీక్ష మాత్రమే. అన్న పానీయాలు పక్కన పెట్టి ఒక రోజు కూర్చుంటే అవేశం తగ్గుతుంది. ఆలోచన మారుతుంది. శాంతి కూడా వెల్లి విరుస్తుంది. అందుకే పంతం నానాజీ ఈ విధంగా మార్గం ఎంచుకున్నారు అనుకోవాలి. ఇక్కడ దీక్ష చేయడం కంటే ముందు తప్పు చేశాను అని ఒప్పుకున్నందుకు ఎమ్మెల్యేకు అభినందనలు తెలియ చెప్పాలి. తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఆయన ప్రాయశ్చిత్త దీక్షకు పూనుకుంటున్నారు అని అంటున్నారు. పవన్ చేపట్టేది లడ్డూ తయారీలో వాడిన నెయ్యి కల్తీ జరిగిందన్న దాని మీద. అలా శ్రీవారి ఉపచారాలలో అపచారం జరిగింది అన్న దానికి ఆయన దీక్ష చేపట్టారు. పంతం నానాజీది స్వీయ తప్పిదానికి ప్రాయశ్చిత్తం. ఈ రెండింటికీ తేడా ఉంది. విషయానికి వస్తే కాకినాడలోని రంగరాయ మెడికల్ కాలేజి వద్ద ఒక వైద్యుని విషయంలో దుర్భాషలు ఆడారు అన్న దాని మీద తప్పు చేశాను అని తెలుసుకుని పంతం నానాజీ దీక్షకు కూర్చుంటున్నారు. సో దీక్ష చేపట్టడం ద్వారా తన తప్పుని దిద్దుకోవడమే కాకుండా మరెప్పుడూ చేయనని కూడా నానాజీ చెప్పబోతున్నారు. ప్రాయశ్చిత్తం మంచిదే కానీ తప్పులు తరచూ చేయకుండా అది కట్టడి చేయాలి. మనసుని శరీరాన్ని అదుపులో ఉంచుకోవాలి. అపుడే ప్రాయశ్చిత్తానికి అర్ధం పరమార్ధం అని వేదాంతులు చెబుతారు. రాజకీయ నాయకులకు నిత్య యజ్ఞంగా ఉంటుంది. జనంతో వారు ఉంటారు. దాంతో వారి ఎమోషన్స్ కూడా ఒకేలా ఉండలేవు. అలాంటపుడు వారు దీక్షలతోనే తప్పులు దిద్దుకుంటూ పోతే ఎన్ని అలా చేయాలో అన్న చర్చ కూడా వస్తోంది. ఏది ఏమైనా ఒక్క మాట చెప్పుకోవాలి. జీవితం అశాశ్వతం, అందులో అధికారం ఇంకా అశాశ్వతం. అందువల్ల వచ్చిన అవకాశాన్ని లక్షల జనం మెచ్చకపోయినా నొచ్చుకునేలా ఉండకుండా జాగ్రత్తగా వాడుకుంటే అంతకు మించిన ప్రాయశ్చిత్తం దీక్ష వేరేది ఉండదని అంటున్నారు. మరి ఆ సూచనలను రాజకీయ జీవులు పాటిస్తారా అన్నదే చూడాల్సి ఉంది.

## ప్రజల కోసం వినూత్న నిర్ణయం

అధికారంలోకి వచ్చారు. అప్పటి నుంచి ప్రభుత్వ పథకాలు, పాలనపైనే ఆయన ప్రధానంగా దృష్టి పెట్టారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ముందుకు సాగుతున్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలు రిపీట్ కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. కట్ చేస్తే.. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆధార్ కార్డు వలే రాష్ట్రంలోనూ అలాంటి వినూత్న ప్రయోగానికి రేవంత్ ఆలోచన చేశారు. సరికొత్త విధానంతో అర్హులైన వారికే ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోబోతున్నారు. ఇందుకోసం ప్రజలకు డిజిటల్ కార్డులు అందించేందుకు సిద్ధమయ్యారు. ఈ కార్డు ద్వారా కేవలం సంక్షేమ పతకాలకే కాకుండా ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలన్నింటికీ అనుసంధానం చేయబోతోంది. ఇటీవల రాష్ట్ర పీసీసీ చీఫ్‌గా మహేశ్ కుమార్ గౌడ్ నియామకం అయ్యారు. ఆయన సన్మానం సందర్భంగా కాంగ్రెస్ శాసనసభా పక్షం ప్రత్యేకంగా సమావేశం అయింది. ఈ సందర్భంగా ఈ రేవంత్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

### పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత దీక్షకు

## పోలిశెట్టి చంద్రశేఖర్ మద్దతు

**రామచంద్రపురం మార్కెట్ శ్రీ వెంకటేశ్వర స్వామికి గో క్షీరాభిషేకం**



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** కలియుగ ఇలవేల్పు తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నందు జగన్ ప్రభుత్వం శ్రీవారి లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వుతో తయారైన నేతిని ఉపయోగించి స్వామి వారి పవిత్రతను భ్రష్టు పట్టించారని,స్వామి పవిత్రతను తిరిగి నిలిపేందుకు,పాప ప్రాయశ్చిత్తం కోసం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేపడుతున్న ప్రాయశ్చిత దీక్షకు మద్దతుగా సోమవారం జనసేన పార్టీ ఇన్చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ సెంటర్ లో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నందు శ్రీ వెంకటేశ్వర స్వామికి గో క్షీరం,పసుపు నీళ్లతో అభిషేకం కావించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాసంశెట్టి సత్యం విచ్చేశారు.తొలుత చెరుకుపల్లి గణేష్ శర్మ పౌరోహిత్యంలో వాసంశెట్టి సత్యం శ్రీ వెంకటేశ్వర స్వామికి క్షీరాభిషేకాన్ని ప్రారంభించారు. అనంతరం చంద్రశేఖర్,కూటమి నాయకులు స్వామివారిని గోక్షీరం,పసుపు నీళ్లతో అభిషేకిం చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నేతలు గొల్లపల్లి కృష్ణ,పోలిశెట్టి పెదబాబు,నంబుల నాగు,సత్యవాడ శ్రీహరి పంతులు, సంపతి సత్యనారాయణ, మట్టా దుర్గారావు, వి.కుటుంబరావు, పడాల లోవరాజు, కొట్టు సాయిచందు, ఆదిత్య, ఈతా శ్రీను, పాలూరు వీరబాబు, అంపోలు సత్యనారా యణ, చవాకుల సత్తిబాబు, వడ్డి సత్తిబాబు, జగ్గంపూడి బాబులు, తెలుగుదేశం నాయకులు కడియాల రాఘవన్, నారపరెడ్డి బలరాం, కంచుమర్తి బాబురావు, కనకాల వెంకటేశ్వర్రావు, చందమామ వాసు, కవల నానాజీ, నాయుడు మాస్టారు, నండూరు ఫణి కుమార్, అల్లం శ్రీను, బిజెపి నాయకులు కేశవ రాఘవేంద్రరావు, తోట కృష్ణ ఇంకా కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కడలి వెంకటేశ్వరరావు హఠాన్మరణం

**మాజీ ఎంపీ మార్గాని భరత్, డాక్టర్ గూడూరు శ్రీనివాస్ సంతాపం**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** నగరానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ప్రముఖ బీసీ నాయకుడు కడలి వెంకటేశ్వర రావు (52) హఠాన్మరణం చెందారు.గత రెండు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనను నగరంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం కన్నుమూశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చురుకైన నాయకుడిగా, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ కీలక అనుచరుడుగా వ్యవహరించిన ఆయన మరణాన్ని వైసీపీ శ్రేణులు జీర్ణించుకోలేక పోతున్నాయి. ప్రతి ఏటా శెట్టిబలిజ, గౌడ కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి ఆయన ఎంతో కీలక పాత్ర పోషించేవారు. మాజీ ఎంపీ భరత్ రామ్ సహకారంతో పార్టీని ముందుకు తీసుకువెళ్లేందుకు బీసీలను కూడగట్టి ఐక్యంగా పనిచేసేవారు. రాజకీయాలపై ఉన్న ఆసక్తితో ఉపాధ్యాయ వృత్తిని స్వచ్ఛందంగా వదిలేసి 2014 ఎన్నికల్లో రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేశారు. ఆ తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి మార్గాని భరత్ రామ్ ముఖ్య అనుచరుడిగా పని చేశారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న రాజమహేంద్రవరం మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్, వైసీపీ రాజమహేంద్రవరం పార్లమెంట్ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ తదితర నాయకులు హుటాహుటిన ఆసుపత్రికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. పార్టీ తరపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కడలి వెంకటేశ్వరరావు మృతదేహాన్ని స్థానిక రెహమత్ నగర్ లో ఉన్న ఆయన నివాసానికి తరలించారు. రేపు రాజమండ్రి లో అంత్యక్రియలు నిర్వహిస్తారు.

### మంత్రి కందులను కలిసిన

## హమాలీ జట్ల కార్మికులు

**రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్‌కు యూనియన్ నాయకులు వినతి**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక లాలాచెరువు సి డబ్ల్యూ సి గౌడన్ లో పని చేస్తున్న హమాలీ కార్మికులకు పని కల్పించాలని కోరుతూ రాజమండ్రి జట్ల లేబర్ యూనియన్ నాయకత్వం లో సోమవారము ఉదయం రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ నెల 25న విజయవాడలో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ని కలిసి ఈ విషయం గురించి ఆయనకు వివరించడం జరుగుతుంది అని అన్నారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు తాటిపాక మధు మాట్లాడుతూ 1964 సంవత్సరాల నుంచి లాలాచెరువు సి డబ్ల్యూ సి గౌడన్ లో 150 మంది ది సౌత్ సెంటరల్ రైల్వే లేబర్ కాంట్రాక్ట్ కోపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో పనిచేస్తున్నామని అన్నారు.గతంలో ఎఫ్ సీ ఐ, సివిల్ సప్లయ్ కార్పొరేషన్ తమ రైస్ ను ఈ గౌడన్ లో పెట్టేవారు అప్పుడు అవిధంగా మాకు పని వుండేది అన్నారు కానీ గత ఐదు సంవత్సరాల నుండి రైస్ కానీ ఏ ఇతర సామగ్రి గాని సరఫరా చేయలేదని దీనితో పని లేక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని మధు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికులకు పని కల్పించాలని మధు డిమాండ్ చేశారు.మంత్రిని కలిసిన వారిలో జట్ల లేబర్ యూనియన్ అధ్యక్షులు ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ కె రాంబాబు, సీపీఐ నగర కార్యదర్శి వి కొండలరావు, జట్ల సంఘం కార్యదర్శి సప్పా రమణ, సిడబ్ల్యూసి పెద్ద మేస్త్రీ బి.సత్తిబాబు, కె.ముత్యాలనాయుడు, జి.కళ్యాణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటర్ వాయిస్

## వంద రోజుల పాలన

తెలుగుదేశం పార్టీ నాయకత్వంలోని జనసేన, బిజెపి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడి శుక్రవారానికి వంద రోజులు పూర్తయిన సందర్భంగా పాలనా తీరును పరిశీలిస్తే ఉగాది పచ్చడిలా అనిపిస్తోంది. గత ప్రభుత్వ విధానాలతో విసిగిపోయిన రాష్ట్ర ప్రజానీకం టిడిపి సంకీర్ణాన్ని భారీ మెజార్టీతో అధికారానికి తెచ్చారు. అలాగే ప్రభుత్వ పనితీరుమీద కూడా ప్రజలు కోటి ఆశలు పెట్టుకున్నారు. ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే సామాజిక పెన్షన్లను పెంచుతూ తీసుకున్న నిర్ణయం సానుకూల సంకేతాలను పంపింది. ఆయా తరగతులవారంతా సంతోషించారు. ఇచ్చిన మాట ప్రకారం అన్న క్యాంటీన్లను విడతల వారీగా ప్రారంభించడమూ మంచిదే! మెగా డిఎస్‌సి ఫైలుపై సంతకం చేసినా, నోటిఫికేషన్ వాయిదా వేయడంతో అభ్యర్థులకు ప్రయోజనం కలుగలేదు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేక డిఎస్‌సి కోసం గిరిజన నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారు. షెడ్యూల్డు ప్రాంతంలో క్లాస్3, క్లాస్4 ఉద్యోగాలు, టీచర్ తదితర పోస్టులను నూరు శాతం గిరిజనులకే రిజర్వు చేసిన జిఓ నెంబర్ పునరుద్ధరణకు సుప్రీం కోర్టులో ఇంప్లీడ్ కావడానికి సర్కారు ఇంకా నిర్దిష్ట చర్యలు చేపట్టలేదు. గత ప్రభుత్వ హయాంలో వివాదాస్పదంగా మారిన ల్యాండ్ టైట్లింగ్ యాక్టును రద్దు చేసింది. ధాన్యం బకాయిల చెల్లింపు రైతాంగానికి ఊరట. అయితే, సూపర్ సిక్స్ హామీలలో మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు దీపావళి నుండి ఇస్తామన్నారు. రైతులకు ఇస్తామన్న 20 వేల రూపాయలు, తల్లికి వందనం, మహిళలకు ఉచిత ప్రయాణం, యువగళం వంటివి ఎప్పుడిస్తారా అని ప్రజలు ఎదురు చూస్తున్నారు. రాష్ట్రానికి కీలకమైన ప్రత్యేకహోదా గు రించి సంకీర్ణ సర్కారు నేతలు మాట్లాడడమే లేదు. విభజన హామీల ఊసూ లేదు. విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం కార్మికులు మూడేళ్లకుపైగా ఆందోళన కొనసాగిస్తున్నారు. ప్రైవేటీకరించి తీరుతామని కేంద్ర ప్రభుత్వ పెద్దలంటున్నారు.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

### పంతం, అర్ అర్ అర్ లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి

# శాసన సభ సభ్యత్వాలు రద్దు చేయాలి

### - జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన బీఎస్పీ నాయకులు



**రాజమహేంద్రవరం రూరల్ ,విశ్వం వాయిస్ న్యూస్:** రంగరాయ మెడికల్ కాలేజ్ ప్రొఫెసర్ డాక్టర్ ఉమామహేశ్వరరావు పై అమానుషంగా దాడికి పాల్పడిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ పైన, ఎస్సీ ఎస్టీ దళితుల మనోభావాలు దెబ్బ తినేలా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫ్లెక్సీని తొలగించి, ప్రజలను రెచ్చగొడుతూ దళితులపై దాడులకు ఉసిగొలిపిన ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి,అరెస్టు చేసి, వారి శాసనసభ సభ్యత్వాలను రద్దు చేయాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పట్నాల విజయ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పట్నాల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కు ఈ సంఘటనలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాకినాడ రూరల్ శాసన సభ్యులు పంతం నానాజీ ఇటీవల కాకినాడలో ఆటలు ఆడుకోవడానికి పర్మిషన్ ఇవ్వనందుకు సుమారు 200 అనుచరులుతో %ాజ% కులానికి చెందిన డాక్టర్ ఉమామహేశ్వర రావు పై దాడి చేసి, అసభ్య కరమైన భూతులు తిట్టి, ఆయన్ని భయభ్రాంతులకు గురి చేసి అవమానించారని తెలిపారు. చట్టాన్ని చేతిలోకి తీసుకోవడమే గాక అసభ్యకరమైన పదజాలంతో దూషించి నందున చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. దళితుడి పై అమానుషంగా దాడికి పాల్పడిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, అరెస్టు చేయాలని అలాగే శాసనసభ సభ్యత్వా న్ని రద్దు చేయాలని కోరారు. అలాగే ఎస్సీ, ఎస్టీ దళితుల మనోభావాలు దెబ్బ తినే విధంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫ్లెక్సీని బలవంతంగా తొలగించి దళితుల మనోభావాలను దెబ్బతినే విధంగా ప్రవర్తించిన ఉండి నియోజవర్గం ఎమ్మెల్యే రఘురామ కృష్ణం రాజు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, అరెస్టు చేసి, శాసనసభ సభ్యత్వం ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

వీరిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోకపోతే ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చిర్రా రాజు, బీఎస్పీ నాయకులు నక్క వెంకటరత్నం, నగర అర్బన్ ఇంచార్జ్ ఇసుకపట్ల రాంబాబు, నిడదవోలు నియోజకవర్గం అధ్యక్షుడు బయ్యా మునేంద్ర, రాజమండ్రి రూరల్ అధ్యక్షుడు గడ్డం ప్రసాద్, కొవ్వూరు అధ్యక్షుడు దుర్గేష్, ఆశీర్వాదం జిత్తుగా రాజేష్, సిహెచ్ ప్రసాద్, ఎం చిన్నబాబు, జాన్, ఐ.ఎల్.టి.డి మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పడాల మృతికి ప్రెస్ క్లబ్ సంతాపం

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి కి చెందిన కోస్తా సమయం సంపాదకులు సీనియర్ పాత్రికేయులు పడాల వీరభద్రరావు మృతికి సంతాపంగా సోమవారం ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కుడుపూడి సారధి ఆధ్వర్యంలో స్థానిక గణేష్ ప్రెస్ క్లబ్ నందు సంతాప సభ నిర్వహించారు. సభ ప్రారం భంలో ముందుగా పడాల వీర భద్రరావు చిత్రపటానికి పూల మాలవేసి నివాళు లర్పించారు. ఈ సంతాప సభలో అధ్యక్షులు సారధి మాట్లాడుతూ పడాల వీరభద్రరావు మృతి రాజమండ్రి పాత్రికేయ లోకానికి తీరనిలోటని ఆయన భౌతికంగా లేకపోయినప్పటికీ ఆయన జ్ఞాపకాలను ఎప్పటికీ మర్చిపోలేమని ఆయనను కోల్పోవడం చాలా బాధాకరమైన విషయని పడాల కుటుంబానికి ప్రెస్ క్లబ్



తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు కృష్ణ కుమార్,మండేల శ్రీరామ్ మూర్తి, శైలేంద్ర, కోస్తా సమయం ఉప సంపాదకులు చీకట్ల శివన్నా రాయణ, యర్రా ఉమా మహే శ్వరావు, శ్రీనివాస్ యాదవ్, రమేష్ రాజా, సారధి, రాము, రత్నకిషోర్, సోమరాజు, గోపి, ఫోటోగ్రాఫర్ సత్య నారాయణ, రాజమహేంద్రి విద్యా సంస్థలు అధినేత టీకే విశ్వేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రఘురామకృష్ణంరాజుపై రాజోలు సర్కిల్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు

### మాలల న్యాయ పోరాట సమితి జేఏసీ నాయకులు




**రాజోలు విశ్వం వాయిస్ న్యూస్ :-** భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఫ్లెక్సీని చింపేసిన ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజుపై రాజోలు సర్కిల్ పోలీస్ స్టేషన్లో రాజోలు మండల మాలల న్యాయ పోరాట సమితి జేఏసీ నాయకులు పిర్యాదు చేసారు. ఈ మేరకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా రాజోలు అంబేద్కర్ సామాజిక భవనంలో జేఏసీ మండలాధ్యక్షులు మట్టా సురేష్ కుమార్ ఆద్వర్యంలో సోమవారం సమావేశమైన మాల న్యాయపోరాట సమితి సభ్యులు అంబేద్కర్ ఫ్లెక్సీ చింపిన రఘురామకృష్ణంరాజుపై చర్యలు తీసుకోవాలంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. సమాజంలో కుల మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడానికి ప్రయత్నాలు చేస్తున్న రఘు రామకృష్ణం రాజును వెంటనే ఎమ్మెల్యే పదవీనుండి బర్తరఫ్ చేయ్యాలని కోర్ కమిటీ సభ్యులు బత్తుల మురళీకృష్ణ,విప్పర్తి సాయిబాబు, బత్తుల జనార్ధనరావు, కొల్లాబత్తుల సతీష్ ల, చిలకపాటి శ్రీధర్ లు డిమాండ్ చేశారు. అనంతరం రఘు రామకృష్ణం రాజుపై పిర్యాదు చేయ్యడానికి జేఏసీ నాయకులు రాజోలు పోలీస్ స్టేషన్ కు వెళ్లగా స్టేషన్ ఇంచార్జ్ అందుబాటులో లేకపోవడంతో రాజోలు సర్కిల్ పోలీస్ స్టేషన్ కు చేరుకుని రాజోలు సిఐ నరేష్ కుమార్ కు రఘు రామకృష్ణంరాజుపై పిర్యాదు చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేయ్యాలని కోరారు. ఉన్నతాధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని జేఏసీ నాయకులకు హామీ ఇచ్చిన రాజోలు సీఐ కేసుకు సంబంధించిన రిసీప్ట్ జేఏసీ నాయకులకు అందచేశారు. తదుపరి రాజోలు తాసీల్దార్ కార్యాలయంలో రఘురామకృష్ణం రాజును ఎమ్మెల్యే పదవి నుండి బర్తరఫ్ చేయ్యాలని ప్రభుత్వానికి తెలియ పర్చాల్సిందిగా మెమోరాండాం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రధాన కార్యదర్శి లిఖితపూడి బుజ్జి, ఉపాధ్యక్షులు మందపాటి మధు,చింతా మదుకుమార్,జిల్లెళ్ళ వినోద్,మట్టా ఏడుకొండలు,రావి విజయ్,చింతా శ్రీను, బొడ్డపల్లి పుల్లయ్య,గోగి మోహన్,బుంగ శ్రీను, మెడబల శేఖర్,విప్పర్తి నఫా కుమార్, కలిగితి త్రీమూర్తులు, యడ్ల రవి, బత్తుల లక్ష్మణ్, గోగి రవీంద్ర, బత్తుల రాజేష్, నల్లి నాగబాబు, నీతిపూడి సత్యనారాయణ, బత్తుల రాజశేఖర్, మట్టా నాగరాజు,మట్టా సుమన్, కాకర విశ్వనాథం, యడ్ల రజనీకాంత్, రాపాక శ్రీరాంమూర్తి, కత్తిమండ సురేష్, కత్తిమండ ఇమ్మనియేల్, ఇంజేటి రాంబాబు, మానుకొండ దయానంద్, మేడిది యేసురత్నం, పోతుల బుజ్జి, తాడి ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు తర్ఫీదుతో పోటీలలో గెలుపు సాధ్యం

### జాతీయ బృందగాన పోటీలలో రాజమహేంద్రి మహిళా కళాశాల విద్యార్థులకు మొదటి బహుమతి




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** భారత్ వికాస్ పరిషత్ రాజమండ్రి శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉదయం నిర్వహించిన జాతీయ బృంద గాన పోటీలలో రాజమహేంద్రి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థులు మొదటి బహుమతిని గెలుచు కున్నారని రాజమహేంద్రి మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ తేతలి సత్య సౌందర్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సత్య సౌందర్య మొదటి బహుమతి పొందిన విద్యార్థినులను అభినందించి మాట్లాడుతూ భారత్ వికాస్ పరిషత్ రాజమండ్రి శాఖ ఆధ్వర్యంలో చెరుకూరి గార్డెన్స్,జె.యన్ రోడ్డు, రాజమహేంద్రవరంలో నిర్వహించిన జాతీయ బృందగాన పోటీలకు విద్యార్థులు బాగా తర్ఫీదు పొంది ఈ పోటీలలో బాగా పాడినందువలనే మొదటి బహుమతి పొందారని అన్నారు. ఈ పోటీల్లో విజేతలుగా ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థినిలు నందం దివ్య, దేగల శ్రావ్య శ్రీధాత్రి, వెదురుపాక మహేశ్వరి, చీమకుర్తి అక్షయ శ్రీవల్లి, పొక్కునూరి లక్ష్మీ వల్లి సాయి సౌజన్య, పొన్నాడ శ్రీ సాయి నందిని, కోసూరి స్వాతి, కొండా రామచంద్ర లు విజేతలుగా నిలిచి మొదటి బహుమతిని పొందినారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులను అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది,తోటి విద్యార్థులు అభినందించారు.

## టీటీడీ లడ్డు ప్రసాదం కల్తీపై కేంద్ర ప్రభుత్వ సీబీఐతో దర్యాప్తు జరిపించాలి

### నిజాలు నిగ్గుతేల్చాలని,దోషులను శిక్షపడాలి

### డాక్టర్ టి కె విశ్వేశ్వరరెడ్డి, మార్టిన్ లూథర్, బాలేపల్లి మురళీధర్ డిమాండ్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సోమవారం ఉదయం స్థానిక రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో జరిగిన పత్రికా సమావేశంలో తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ టి.కె.విశ్వేశ్వర రెడ్డి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు మార్టిన్ లూథర్ మరియు రాజమహేంద్రవరం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలేపల్లి మురళి లు మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ గత జగన్ ప్రభుత్వంలో తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు లో వాడే నెయ్యి లో జంతు కొవ్వుని, చాపల నూనెను కలిపి ఉన్న నెయ్యిని కొనుగోలు చేసి శ్రీవారి లడ్డు తయారీకి వాడారని ఇది కోట్ల మంది శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని అంటున్నారు. అందువలన వెంటనే కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వాన్ని కోరి సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్, కేంద్ర ప్రభుత్వ సంస్థ (సి.బి.ఐ) తో విచారణ జరిపిస్తే నిజానిజాలు బయట పడతాయని అన్నారు. ఆ వచ్చిన రిపోర్టును బట్టి తప్పు చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకొని జైలుకి పంపించాలని మరలా ఇటువంటిది జరగ కుండా ఉండే విధంగా ఈ చర్యలు ఉండాలని అన్నారు. ఈ పత్రికా సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బెజవాడ రంగారావు, అబ్దుల్లా షరీఫ్, కిషోర్ జైన్, దేవతా సుధాకర్, రాష్ట్ర ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జెటి రామా రావు, పిసిసి మెంబర్ చింతాడ వెంకటేశ్వర రావు, తూర్పుగోదావరి జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ మోతా శారద, జిల్లా బీసీ నాయకులు సత్యనారాయణ మురళి, ఎస్సీ సెల్ నాయకులు బత్తిన చంద్రరావు, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బిల్డర్ బాబి మరియు కాంగ్రెస్ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

### అసుర ప్రభుత్వంగా గత వైసిపి సర్కార్

# తిరుమల తిరుపతిని నిర్వీర్యం చేసింది

- తిరుమల శ్రీవారి ప్రసాదం లడ్డు తయారీలో జరిగిన అపచారానికి ప్రాయశ్చిత్తంగా 11 రోజులపాటు ప్రాయశ్చిత్త దీక్ష
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా తామంతా దీక్షలు చేపడుతున్నాం
- రాజానగరంలో 108 మందితో కలిసి 11 రోజులు పాటు ప్రాయశ్చిత్త హెూమాలు
- లడ్డు తయారీలో పశు మాంసాలు, జంతువుల కళేబరాల నుంచి తీసిన ఆయిల్స్ ఉపయోగించడం అత్యంత దారుణం
- అడ్డగోలుగా అక్రమార్జన కోసం వైసిపి పెద్దలు ఇంతకు దిగజారడం సిగ్గుచేటు
- వివాదంపై సిబిఐ విచారణ జరగడంతో పాటు కారకులను కూటమి ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుంది
- మీడియా సమావేశంలో రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ వెల్లడి




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్రంలో 2019 నుంచి 2024 వరకు కొనసాగింది అసురుల ప్రభుత్వమని వైసిపి సర్కార్ ను ఉద్దేశించి ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తీవ్ర స్థాయిలో విరుచు కుపడ్డారు. ప్రస్తుతం రాష్ట్రంలో నడుస్తున్న ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వాన్ని దేవతల ప్రభుత్వంగా అభివ ర్ణించారు. అసురులు అంటే రాక్షసుల ప్రభుత్వంలో తిరుపతి లడ్డునే భయంకరమైన పశు మాంసంతోను, జంతువుల కలేబారాల ఎముకల నుంచి తీసిన ఆయిల్ ద్వారా తయారు చేయడం అత్యంత దుర్మార్గమైన, మూర?మైన పనిగా పేర్కొన్నారు. అడ్డగోలుగా ధనాన్ని సంపాదించడానికి.. ఆస్తులు పెంచుకోవడానికి ఆ తిరుమల శ్రీవారి లడ్డును కూడా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పెద్దలు వదలకు పోవడం సిగ్గుచేటైన విషయం అన్నారు. తిరుపతి దేవస్థానాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసేసారని ఆరోపించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి పేరును సక్రమంగా పలకడం చేతకాక అల్లా జీసస్ అని పలికే వై వి సుబ్బారెడ్డిని టిటిడి బోర్డు చైర్మన్ చేయడం రాష్ట్ర ప్రజలు, హిందువుల దౌర్భాగ్యమని పేర్కొన్నారు. తిరుపతి వెంకటేశ్వర స్వామి విషయంలో జరిగిన అపచారానికి ప్రాయ శ్చిత్తంగా 108 మంది దీక్ష తీసుకుని 11 రోజులు పాటు ప్రాయశ్చిత్త హెూమాలు నిర్వహిస్తా మన్నారు. జనసేన అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఏ విధంగా ప్రాయశ్చిత్త హెూమం చేస్తున్నారో దానికి సంఘీభావంగా తామంతా ప్రాయశ్చిత్త హెూమాలను 11 రోజులపాటు చేపడుతున్నామన్నారు. మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డికి, ఆయన భార్య భారతికి తిరుపతి లడ్డులో పశుమాంసం, జంతువుల కళేబారాలతో తయారయ్యాయి అన్న విషయం తెలుసన్నారు. ప్రజల సలహాలు సూచనలు తీసుకుని తిరుమల తిరుపతి దేవస్థానానికి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుం దన్నారు. అబద్ధాలు కుట్రలో కుతంత్రాలు తెలిసిన వైసిపి నాయకులు పవన్ కళ్యాణ్ గారి దీక్షపై విమర్శలు చేయడం పెద్దగా ఆశ్చర్యం కలిగించేదేమి కాదన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రజలు అన్ని విషయాలను తెలుసుకున్నారన్నారు. తిరు పతి లడ్డు ప్రసాదాన్ని ఇంత దారుణంగా కలుషితం చేసిన గత వైసిపి పెద్దలు, నాయకుల కుట్రలను ప్రజలు ఇక ఎంత మాత్రం సహించే పరిస్థితి లేదన్నారు. చివరికి ఉత్తర భారత దేశంలో భక్తులు సైతం అసహ్యించుకునే స్థాయికి తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టను అప్పటి ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి దిగజార్చారని ఎమ్మెల్యే బలరామకృష్ణ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తిరుపతి లడ్డు విష యంలో జరిగిన దానిపై ఖచ్చితంగా సిబిఐ విచారణ జరుగుతుందని.. దోషులందరినీ ఖచ్చితంగా ప్రభుత్వం శిక్షిస్తుందని తెలిపారు.. రాజానగరం నియోజక వర్గంలో ప్రతి దేవాలయాన్ని సంప్రోక్షణ చేస్తామని.. అదేవిధంగా 11 రోజులు పాటు ప్రాయశ్చిత్త హెూమాలు చేస్తామన్నారు. అపవిత్రమైన దేవాల యాలను పవిత్రం చేయడానికి పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య రక్షణకై సఫాయి మిత్ర సురక్ష వైద్య శిబిరాల ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ అర్ మహేష్ కుమార్

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

అమలాపురం సెప్టెంబర్ 23: పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య భద్రతకై నిర్వహి స్తున్న సఫాయి మిత్ర సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగ పరుచు కుని ఆరో గ్యవంతమైన జీవనాన్ని గడపాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సూచించారు. సోమవారం జిల్లా వ్యాప్తం గా ఏడు ఆరోగ్య కేంద్రా లలో సఫాయి మిత్ర సురక్ష ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగు తుందని వాటిని ఆయా ప్రాంతాలలోని పారిశుద్ధ్య కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్ట ర్ కోరారు. ఈ మేరకు ఆయన సోమవారం స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి నందు ఏ ర్పాటు చేసిన సఫాయి మిత్ర సురక్ష వైద్య శిబిరాన్ని సందర్శించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛతకు పెద్దపీట వేసి స్వచ్ఛత హీ సేవ పేరిట పలు పారిశు ద్ధ్య కార్యక్రమాలను చేప ట్టాయని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ తెలి పారు. స్వభావ్ స్వచ్ఛత -సంస్కార్ స్వచ్ఛత' అనే ఇతి వత్తంతో స్వచ్ఛత హి సేవ- 2024 పేరిట జిల్లాలో పలు పారిశుద్ధ్య కార్యక్ర మాలు జరుగుతు న్నాయ న్నారు స్వచ్ఛ భారత్ మిషన్ను ప్రారంభించి 10 ఏళ్లు పూర్తయిన సంద ర్భంగా స్వచ్ఛతా హీ సేవ పరిశు భ్రత కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు పారిశుద్ధ్య కార్మి కులు వారి కుటుంబాల సంక్షేమం, గౌరవాన్ని కాపా డేలా విభిన్న కార్యక్ర మాలు జరుగుతు న్నాయ న్నారు ఆరోగ్య శిబిరాలు నిర్వహణ, సంక్షేమ పథకాల లబ్ధికి ఏకగవాక్ష వి ధానాన్ని అమల్లోకి తేవడం జరిగిం దన్నారు వీరివ్యక్తిగత భద్రతను దృష్టిలో ఉంచుకుని కిట్లు కూడా అందించడం జరి గిందన్నారు బీమా పథకాల క్రింద ప్రమాద,సహజ మర ణానికి పరి హారం అందేలా చర్యలు తీసు కుంటున్నామన్నారు..




ఆసుపత్రికి ఆరోగ్య కార్డును వెంట తీసుకెళ్లి అన్ని వైద్య పరీక్షలు చేయించుకో వాలని సూచించారు. వైద్య సేవ లతోపాటుగా ఐరన్, విటమిన్ సి మాత్రలు అం దించాలని వైద్యా రోగ్య సిబ్బందికి సూచిం చారు పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్ట లేనివని, ఆరో గ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాల న్నారు పరిశుభ్రతకు పెద్దపీట వేసే పారిశుద్ధ్య కార్మి కులు నెలకోసారి అన్ని వైద్య పరీక్షలు చేయించుకోవా లన్నారు ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ డాక్టర్ కార్తీక్ కార్మిక శాఖ సహాయ కమిషనర్ టీ నాగలక్ష్మి ఆసుపత్రి వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...





కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

మంగళవారం/ సెప్టెంబర్/24/2024




www.viswamvoice.com

### పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో

## పారిశుద్ధ్య కార్మికుల పాత్ర కీలకం

**కార్మిక శాఖ మంత్రి సుభాష్... పారిశుద్ధ్య కార్మికులు అనారోగ్యాల బారిన పడకుండా ముందుగానే ఉచితంగా వైద్య పరీక్షల నిర్వహణ, మందుల పంపిణీ**





**రామచంద్రపురం విశ్వంవాయిస్ న్యూస్ :** స్థానిక ఏరియా ఆసుపత్రిలో సఫాయి సురక్ష కార్యక్రమం కింద ఉచిత వైద్య శిబిరం ప్రారంభోత్సవంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శుభాష్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషించే పారిశుద్ధ్య కార్మికులకు సఫాయి సురక్ష కార్యక్రమం కింద ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతోందని తెలిపారు.సోమవారం ఉదయం రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా సఫాయి సురక్ష కింద నియోజకవర్గంలోని పారిశుద్ధ్య కార్మికులకు ఉచితంగా అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించే కార్యక్రమాన్ని మంత్రి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలనే ఉద్దేశంతో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 1 వరకు పక్షం రోజులపాటు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషించే పారిశుద్ధ్య కార్మికులు రోగాల బారిన పడే అవకాశం ఉన్న నేపథ్యంలో పరిశుద్ధ కార్మికులకు ఉచితంగా అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు ఇచ్చే సఫాయి సురక్ష కార్యక్రమం సోమవారం రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. పరిశుద్ధ కార్మికులతో పాటు భవన నిర్మాణ కార్మికులకు కూడా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సెప్టెంబర్ 17 నుంచి మొక్కలు నాటడం, పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ర్యాలీలు మానవహారాలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలందరూ చెత్తను బహిరంగ ప్రదేశాలలో వేయకుండా మునిసిపాలిటీ సిబ్బందికి మాత్రమే అందజేయాలని బహిరంగ ప్రదేశాలలో ఉమ్మి వేయడం మలవిసర్జన చేయడం వంటి కార్యక్రమాలు చేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సెట్ రాజ్,ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ పవన్ కుమార్ ప్రజాప్రతినిధులు అధికారులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### తాలూకా శెట్టిబలిజి సమావేశంపై స్పందించిన

## పిల్లి సుభాష్ చంద్రబోస్



**రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** రామచంద్రపురం పట్టణంలో స్థానిక శెట్టిబలిజి కల్యాణ మండపంలో నియోజకవర్గం తాలూకా శెట్టిబలిజి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసమావేశానికి రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ ముఖ్యధితిగా పాల్గొన్నారు. అయితే అనివార్య కారణాలు పాత కమిటీ మరియు నూతన కమిటీ సభ్యులు వల్ల సమావేశంలో స్వల్ప ఘర్షణలు చెలరేగడంతో వెంటనే పోలీస్ సిబ్బంది స్పందించి ఎటువంటి అసంఘటిత ఘటనలు జరగకుండా భద్రత పరంగా ముందే అంచనా వేసి భారీ బ్యాందొబస్త్ మొహరించడం జరిగింది. సభ ప్రశాంతంగా జరగక పోవడంతో సంఘం గౌరవ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ సభ వాయదా వేయడం జరుగుతుందని అప్పటివరకు పాత కమిటీ అధ్యక్షుడు నరాల ఏడుకొండలు కొనసాగుతారని అన్నారు. ఈవిషయంపై బోస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ఎంతో ప్రతిష్టంగా వున్న రామచంద్రపురం నియోజకవర్గం తాలూకా శెట్టిబలిజి సంఘంలో కొన్ని శక్తులు ఆడుకుంటున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. శెట్టిబలిజి సామజికవర్గంలో రామచంద్రపురం నియోజకవర్గంలో వార్డ్ నెంబర్లనుండి ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులుగా, పార్లమెంట్ సభ్యులుగా ఎన్నో వున్నత పదవులు పొందినా ఆది శెట్టిబలిజి సంఘం ప్రతిష్టత మాత్రమే ప్రధాన కారణం అని గుర్తుకు చేశారు. వ్యక్తిగతంగానో,కులానికి వ్యతిరేకం గానో,లేకపోతే మరో కులానికి వ్యతిరేకం గానో స్థాపించలేదన్నారు. సామజికంగా వున్నందువలన దానిని రూపుమాపాడంకోసంమే తాలూకా రామచంద్రపురం నియోజకవర్గం శెట్టిబలిజి సంఘం నిర్మించాం. సంఘం ద్వారానే బీసీ సామజిక హాస్టల్ ఏర్పాటు అయ్యేలా చెయ్యడం జరిగిందన్నారు. ఇంకో 10 రోజులలో మళ్ళీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని మీడియా ద్వారా తెలియజేశారు. అప్పటివరకు నరాల ఏడుకొండలు కొనసాగుతారు.

### సామాజిక తనిఖీకి దస్త్రాలు

## ఇవ్వని అధికారులు !

**శంఖవరంలో 16 సామాజిక తనిఖీకి రంగం సిద్ధం.. కొన్ని పంచాయతీలు ఇంకా దస్త్రాలు ఇవ్వలేదు**
**ఇవ్వలేదనే నివేదిస్తామన్న తనిఖీ బృందం.. ఇక పారదర్శక సామాజిక తనిఖీలు ఎలా షురూ..?**
**ఆదివారం నుంచి పంచాయతీల వారీగా సోషల్ ఆడిట్**
**సామాజిక తనిఖీపై ప్రజలకు అందని సమాచారం.. అక్టోబర్ 3 న మండల స్థాయి సామాజిక తనిఖీ ప్రజా వేదిక**




**శంఖవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలోని 14 పంచాయితీల పరిధిలో 1.04.2023 నుంచి 31.03.2024 వరకూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులతో పంచాయితీ రాజ్ శాఖ, గ్రామీణ రక్షిత తాగు నీరు సరఫరా పథకం, గృహ నిర్మాణ పథకం, సర్వ శిక్షా అభియాన్ పథకం... ఈ నాలుగు శాఖల పరిధిలో చేపట్టిన వివిధ నిర్మాణ, అభివృద్ధి పనులపై 16వ వార్షిక సామాజిక తనిఖీకి రంగం సిద్ధం అయ్యింది. ఈ తనిఖీలు ఆదివారం నుంచి జరుగ నున్నాయి. అయితే ఈ తనిఖీలకు ముందు ఈ నాలుగు శాఖల అధికారులతో మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలోని సమావేశ మందిరంలో శనివారం మధ్యాహ్నం 3 గంటలకు సమన్వయ, సమీక్షా సమావేశాన్ని ఉపాధి హామీ సామాజిక తనిఖీ బృందం నిర్వహించింది. ఈ సమావేశానికి ముందు గాని, సమావేశంలో గాని ఆ నాలుగు శాఖల అధికారులు తమ శాఖల తరఫున చేసిన అభివృద్ధి పనుల వివరాలను నమోదు చేసిన రికార్డులు, ఎమ్.బుక్ లు సమర్పించాల్సి ఉంది. అయితే కొన్ని పంచాయతీలు ఇంకా ఆయా దస్త్రాలను సామాజిక తనిఖీ బృందానికి ఇవ్వలేదు. దీంతో ప్రస్తుతానికి కొందరు పంచాయతీ కార్యదర్శులు ఉద్దేశ పూర్వకంగానే తాత్కాలిక సహాయ నిరాకరణ చేపట్టినట్టు తెలుస్తోంది. 14 పంచాయతీల్లో చేపట్టే ఉపాధి హామీ సామాజిక తనిఖీ బృందానికి పంచాయతీ కార్యదర్శులు పూర్తి స్థాయిలో సహకరించి, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎంపిపి రాజబాబు ఆదేశించారు. సామాజిక తనిఖీ బృందం నాయకుడైన స్టేట్ రిసోర్స్ పర్సన్ పి.సింహాంద్రి మాట్లాడుతూ ఈ సామాజిక తనిఖీలను రెండు విడతలుగా నిర్వహిస్తామని చెప్పారు. మొదటి విడత 7 పంచాయతీలు, మలి విడత మిగిలిన 7 పంచాయతీల పరిధిలోని గ్రామాల్లోనూ నిర్వహిస్తా మన్నారు. తనికీ చేపట్టే ముందు రోజు ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు టాంటాం వేయించడం ద్వారా ప్రజలకు సమాచారం దించాలి అన్నారు. గ్రామాల్లో ఉపాధి హామీ ద్వారా చేపట్టిన ప్రతీ పనికి సంబంధించిన రికార్డులను తనికీ బృందాలకు ఇచ్చి సహకరించాలి అన్నారు. 14 పంచాయతీల్లోనూ 706 పనులకు రూ. 6,43,85,645 లను కూలీలకు వేతనాలుగా చెల్లించామని, అదిగాక రూ. 27,56,610 లను మెటిరీయల్ కాంపౌండ్ కింద వివిధ వస్తు, సామాగ్రి కొనుగోలుకు వ్య?యం చేసారని ఆయన వెల్లడించారు. ఒక్క పంచాయతీ రాజ్ శాఖ ద్వారానే రూ. 1,59,00,614 మేర పనులను చేపట్టారు అన్నారు. సామాజిక తనిఖీలు పూర్తి కాగానే, వచ్చే అక్టోబర్ నెల 3 వ తేదీన మండల ప్రజా పరిషత్తు కార్యాలయం ప్రాంగణంలో మండల స్థాయి సామాజిక తనిఖీ బహిరంగ ప్రజా వేదికను నిర్వహించ నున్నట్లు ఈ సామాజిక తనిఖీ బృందం నాయకుడు, స్టేట్ రిసోర్స్ పర్సన్ పి.సింహాద్రి వెల్లడించారు. సామాజిక తనికీ బృందాలకు పంచాయతీ సిబ్బంది పూర్తి స్థాయిలో సహకరించాలని ఈఓపిఆర్డీ జయంతి శివరామకృష్ణ ఆదేశించారు. ఆయా గ్రామాల్లో నిర్వహించే సామాజిక తనికీ గ్రామ సభలను ప్రత్యేక పరిశీలకులు పర్యవేక్షిస్తారని హెచ్చరించారు. ప్రతీ ఒక్కరు పారదర్శకంగా సిబ్బందికి సహకరించాలని సూచించారు.

### గణపతి నవరాత్రి అన్న సమారాధనలో

## పాల్గొన్న బత్తుల



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం కాటవరం గ్రామంలో అత్యంత వైభవంగా ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని రాజానగరం నియోజకవర్గం నాసేన కోసం నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి సందర్శించి స్వామివారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, నిడిగట్ల గ్రామ నాయకులు, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## దీపావళి వేళ పటాసుల షాపులకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి

**చింతూరు ఎస్పీ పంకజ్ కుమార్ మీనా**



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** దీపావళి వేళ పటాసుల షాపులకు కీలక ఆదేశాలు జారీ చేసిన చింతూరు ఏ ఎస్పీ దీపావళి పండుగను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవా లని చింతూరు ఏఎస్పీ పంకజ్ కుమార్పేర్కొన్నారు. దీపావళి సందర్భంగా జరిగిన ఘటనలను దృష్టిలో పెట్టుకొని ఈ సంవత్సరం బాణసంచా తయారుచేయు/విక్రయించే దుకాణాల విషయంలో దుకాణదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చింతూరు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో ఎవరైనా అనుమతి లేకుండా బాణ సంచా/టపాసులను ఇళ్లల్లో, షాపులలో, జన సముదాయాల మధ్య గోడౌన్‌లలో స్టాకు అనుమతి లేకుండా నిల్వలు చేసిన లేదా లైసెన్సు లేకుండా అనధికార విక్రయాలు జరిపిన బాణాసంచా విక్రయించే దుకాణదారులు పోలీసులు సూచించిన నియమ నిబంధనలను తప్పని సరిగా పాటించకపోయినా వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకానికి సంబంధించి నష్టపోయిన రైతులకు కచ్చితంగా న్యాయం జరిగేలా చూస్తాం




**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం నియోజకవర్గం, సీతానగరం మండలం, పురుషోత్తపట్నం ఎత్తిపోతల ప్రాజెక్ట్ కి భూములు ఇచ్చిన పురుషోత్తపట్నం, రామచంద్రపురం వంగలపూడి, నాగంపల్లి, కొండేపూడి గ్రామాల రైతులు డిమాండ్స్ గత ప్రభుత్వం పట్టించుకోకపోవడం వలన నష్టపోయిన రైతుల సమస్య ఎన్నికల సమయంలో ప్రస్తుత ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ దృష్టికి రైతులు తీసుకురావడంతో నష్టపోయిన రైతుల అండగా నిలబడటానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్ ఉప-ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించడంతో నష్టపోయిన రైతులకు న్యాయం చేయడానికి రాజమహేంద్రవరం జిల్లా కలెక్టర్ ప్రశాంతితో రైతుల సమక్షంలోనే ఎమ్మెల్యే బలరామకృష్ణ గారు ఫోన్ కాల్లో సంప్రదించగా వారు వాటిపై చర్చించి కచ్చితంగా న్యాయం చేస్తామని తెలిపారు. నష్టపోయిన రైతులు రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పని తిరుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వారి వెంట జనసేన,తెలుగుదేశం, బిజెపి పార్టీల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

## అన్నవరం ప్రసాదం నెయ్యి నాణ్యతపైనా విచారించండి



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** భారతదేశంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ మూర్తి వారి దేవస్థానానికి ప్రసాదం, ఇతర వంటకాలలో కలుపుటకు ఆవు నెయ్యిని మాత్రమే ఉపయోగిస్తారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న 2019-2024 సంవత్సరాల కాలంలో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ మూర్తి దేవస్థానంలో స్వామి వారికి సమర్పించిన వివిధ నివేదన నైవేద్యాలు, ప్రసాదాలు, భక్తులకు వడ్డించిన ఆహార పదార్థాల్లో వినియోగించిన నెయ్యి విషయంపై దర్యాప్తు చేయించాలని శంఖవరం జనసేన పార్టీ అధ్యక్షుడు మేకల కృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆయన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు సోమవారం రిజిస్టర్ పోస్టు ఫిర్యాదు చేసారు. రివర్స్ టెండరింగ్ పేరుతో మార్కెట్ ధరల కన్నా అతి తక్కువ ధరలకు ఆవు నెయ్యిని కొంత మంది కాంట్రాక్టర్లు సరఫరా చేస్తున్నారు. కొందరు ఆవు నెయ్యి పేరుతో అతి తక్కువ ధరలకు నాణ్యత లేని, ఇతర తక్కువ రకం, హీన రకమైన నెయ్యిలను సరఫరా చేస్తూ అదే మేలిరకం ఆవు నెయ్యిగా నమ్మిస్తూ సరాఫరా చేస్తూ, మోసగించి సొమ్ము చేసుకొని పబ్బం గడుపు కొంటున్నారు. 2019-2024 సంవత్సరాల్లో అప్పటి అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల మౌఖిక ఆదేశాలతో కల్తీ ఆవు నెయ్యి మాత్రమే కాకుండా యితర వస్తువుల సరఫరాల విషయాల్లో దేవాదాయశాఖ నియమ నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టులు దక్కించుకొని, నాసి రకం వస్తువులను సరఫరా చేసి దేవాదయ శాఖ నుండి బిల్లులను కాజేసారు. దేవస్థానానికి సరఫరా జరిగిన నెయ్యిపై సమగ్రమైన దర్యాప్తు జరిపి భాద్యులపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, దేవాదాయశాఖ ఉన్నత అధికారులకు మేకల కృష్ణ ఫిర్యాదు చేసామని మేకల కృష్ణ స్థానిక మీడియాకు ఓ ప్రకటనలో తెలిపారు.

## ఉండి ఎమ్మెల్యే రఘురామ దిష్టిబొమ్మ దగ్ధం




**సఖినేటిపల్లి విశ్వం వాయిస్ న్యూస్** రాజ్యాంగాన్ని విస్మరించి ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ మాలల న్యాయ పోరాట సమితి,ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు సఖినేటిపల్లి మండలం ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు ఏలూరు పాడు గ్రామంలో అంబేద్కర్ ఫ్లెక్సీని అందరి ముందు దారుణంగా తొలగించి అవమాన పరిచినందుకు నిరసనగా సఖినేటిపల్లి మూడు తూములు అంబేద్కర్ సెంటర్ మెయిన్ రోడ్లో ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నినాదాలు చేశారు. తొలుత సఖినేటిపల్లి మూడు తూముల దగ్గరనున్న బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించి. ఈ కార్యక్రమంలో కుసుమ చంద్రశేఖర్ , తాడి.సహదేవ్,చింతా రాజాబాబు,గెడ్డం ఫిలిప్ రాజు,కొల్లా బత్తుల నాని,నల్లి శివ కుమార్, కుసుమ చింటు, తోటే రాజేష్,యేల్లమెల్లి కిషోర్, గెడ్డం నెహెమ్యా,గెడ్డం డేవిడ్,కొల్లాబత్తుల అశోక్, కుసుమ.చింటు,డొల్లా మార్టెన్,చింతా ప్రసాద్, సరేళ్ళ ప్రసన్నకుమార్, జిల్లెళ్ళ రవింద్ర,చొప్పల శేఖర్,జిల్లెళ్ళ చిట్టిబాబు, చింత శరత్ కుమార్, చొప్పల డేవిడ్,చొప్పల శ్యాం కుమార్ ,చింత ప్రసాద్,గుజ్జి ఏసుబాబు, చొప్పల మధు,నల్లి మధు,చింతా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీవర్, డయేరియాపై అవగాహన, సర్వే చేపట్టిన హెల్త్ సిబ్బంది



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో ఆరోగ్య శాఖ అధికారులు దోమల నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం వరద ప్రభావిత ప్రాంతాలలో దోమల నివారణ కార్యక్రమాల నిర్వహణ, ఫీవర్, డయేరియా సర్వే చేపట్టారు ఈ సందర్భంగా వరద ముంపు ప్రాంతంలో ఇంటింటికీ వెళ్లి లార్వా ఎలిమినేషన్, ఇండోర్ స్పేస్ స్ప్రే, యాంటీ లార్వా ఆపరేషన్, చేసి, ఫీవర్ మరియు డయేరియా సర్వే నిర్వహించారు. ప్రతి ఒక్కరూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటూ వ్యాధులకు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ ఆనంద్, పంచాయతీ కార్యదర్శి రామరాజు వర్మ, హెల్త్ అసిస్టెంట్ బి రాజేంద్ర ప్రసాద్, ఏఎన్ఎం, పి దీప్తి, ఆశవర్కర్ బి కుమారి, మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు ఆధునిక వ్యవసాయంపై అవగాహన కలిగి ఉండాలి: ఎమ్మెల్యే




**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఏలేశ్వరం, ప్రతి రైతు ఆధునిక వ్యవసాయంపై అవగాహన కలిగి ఉండాలి వరుపుల సత్యప్రభ పిలుపునిచ్చారు. ఈ మేరకు మండలంలోని ఎర్రవరం గ్రామంలో ఆమె పొలం పిలుస్తోంది కార్యక్రమం పై పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందేలా వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు సలహాలు సూచనలతో రైతులు వ్యవసాయాన్ని కొనసాగించాలన్నరు. రైతులు పంటతోపాటు పాడిని కొనసాగించిన నాడు సేంద్రియ ఎరువులు సొంతంగా తయారు చేసుకోవచ్చాన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ వరుపుల తమ్మయ్య బాబు ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, సర్పంచ్ బీశెట్టి అప్పలరాజు, మాజీ జెడ్పిటిసి జ్యోతుల పెద్దబాబు, టిడిపి నాయకులు బస ప్రసాద్, మైరాల కనకారావు, మండల వ్యవసాయ అధికారి బి జ్యోతి సిబ్బంది ఉన్నారు.

## దళితులపై ప్రత్యక్ష దాడులకు దిగుతున్న చట్టసభ ప్రతినిధులు

- వెనక ఉండి దాడులు చేయించే స్థాయి నుంచి ప్రత్యక్ష దాడులు చేసే స్థితికి మారిన ఆధిపత్య కులనేతలు
- పంతం నానాజీ, రఘురామకృష్ణరాజు లపై చట్టపరమైన చర్యలు తీసుకొని రిమాండ్ కు పంపాలి
- చట్టాలను ధిక్కరించి, రాజ్యాంగాన్ని గౌరవించని వ్యక్తులను చట్టసభల నుంచి బహిష్కరించాలి
- స్వతంత్ర జనతా పార్టీ (రిపబ్లిక్) చీఫ్ బర్రే ఆనంద్‌కుమార్ డిమాండ్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ ఎమ్మెల్యే పంతం నానాజీ, ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణ రాజు లు ఎస్సీలపై చేస్తున్న దాడులను ఖండిస్తూ "స్వతంత్ర జనతా పార్టీ (రిపబ్లిక్)" చీఫ్ బర్రే ఆనంద్ కుమార్ సోమవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా బర్రే ఆనంద్ కుమార్ మాట్లాడుతూ, "గతంలో ఎస్సీలపై కుల వివక్షత కలిగిన ప్రజా ప్రతినిధులు, వెనక ఉండి దాడులు చేయించేవారు. ఇప్పుడు ఆ స్థాయి దాటి, ఎస్సీలపై ఉన్న ఉక్రోసం తారాస్థాయికి చేరి, వారే ప్రత్యక్ష దాడులకు పాల్పడుతూ, కులోన్మాదులను ఉత్తేజపరుస్తూ, రాక్షస ఆనందాన్ని పొందుతున్నారు. ఈ విధముగా తమ రాజకీయ ఎదుగుదల కోసం ఎస్సీలను బలిపశులను చేస్తున్నారు. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ కాకినాడ ఎమ్మెల్యే పంతం నానాజీ నిస్సిగ్గుగా ఎస్సీ వర్గానికి చెందిన ప్రభుత్వ డాక్టర్ ఉమా మహేశ్వరరావుపై బూతులు తిడుతూ, రెచ్చిపోతూ మీడియా, ప్రజల సమక్షంలోనే దాడి చేశాడు. మెడికల్ కాలేజ్ విద్యార్థుల కోసం కేటాయించబడిన క్రీడా ప్రాంగణంలో బయట వ్యక్తులు వచ్చి కబ్జా చేయడం, విద్యార్థినులపై అసభ్యంగా ప్రవర్తించడం వంటి చేష్టలను వ్యతిరేకించిన ప్రభుత్వ డాక్టర్ ఉమా మహేశ్వరరావు పై ఎమ్మెల్యే పంతం నానాజీ స్వయంగా దాడి చేయడం చూస్తుంటే, ఇలాంటి వ్యవహారాలు చేయించడానికే ఎమ్మెల్యేగా గెలిచారా అనే అనుమానం వస్తుంది. అదేవిధంగా మరో ప్రాంతంలో ఉండి నియోజకవర్గ ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు భారత రాజ్యాంగ నిర్మాత, భారతదేశానికి భవిష్యత్తును ప్రసాదించిన విధాత, బాబాసాహెబ్ అంబేద్కర్ ఫ్లెక్సీ చింపుతో, దేశద్రోహు లను, కులోన్మాదులను ఉత్తేజపరుస్తూ, రాక్షసానందాన్ని పొందుతున్నారు. చట్టాలను, భారత రాజ్యాంగాన్ని పరిరక్షించవలసిన ప్రజా ప్రతినిధులు ఉండవలసిన చట్టసభలలో ఇలాంటి వ్యక్తులు ఉండడంవల్ల, భవిష్యత్ తరాలకు చెడు సంకేతం పంపినట్లుగా ఉంటుంది. కావున ఇలాంటి వ్యక్తులను తక్షణమే చట్టసభల నుంచి బహిష్కరించి, చట్టబద్ధమైన విధానాలతో పంతం నానాజీ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు, రఘురామకృష్ణ రాజు పై దేశద్రోహం కేసు మరియు అట్రాసిటీ కేసు నమోదు చేసి, తక్షణమే రిమాండ్ చేయవలసిందిగా సంబంధిత అధికారులకు, పత్రికా ముఖంగా తెలియజేయుచున్నాము. ఇలాంటి రాజ్యాంగ వ్యతిరేక శక్తులపై "స్వతంత్ర జనతా పార్టీ (రిపబ్లిక్)" ఆధ్వర్యంలో మా పోరాటాన్ని కొనసాగిస్తామని ఆనంద్ కుమార్ స్పష్టం చేశారు.

## జిత్ మోహన్ మిత్ర కళావేదికపై బిరుదులతో సత్కారాలు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక గోకవరం బస్టాండ్ దగ్గరలోని జిత్ మోహన్ మిత్ర కళావేదిక పై ఆదివారం సాయంత్రం నటగాయకుడు శ్రీపాద జిత్ మోహన్ మిత్ర అధ్యక్షతన రెండు కార్యక్రమాలను నిర్వహించారు. సిహెచ్ విశ్వనాధ్ జ్యోతి ప్రజ్వలన చేసారు. కుందా మాస్టారు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. నిమ్మలపూడి గోవింద్, గుమ్మడి సమర్పణరావు, బి సీతారామారావు, వి జగపతి, జె శివప్రసాద్, ఏ ఎస్ ఆనంద్ సుక్కిరెడ్డి శ్రీనివాసరావు, అతిధులుగా పాల్గొన్నారు. ముందుగా జిత్ మోహన్ మిత్ర 21వ వార్షికోత్సవం నిర్వహించి, పివిఎస్ కృష్ణారావుకి కళారత్న బిరుదు, అందజేసి, కృష్ణారావు దంపతులను సత్కరించారు. పలువురు మిత్రులు, సైయోభిలాషులు, పూలమాలలతో ముంచెత్తారు. ముద్రగడ ఏసుబాబుకి కళాబంధు బిరుదు ప్రదానం చేసి, ఏసుబాబు దంపతులను ఘనంగా సత్కరించారు. పలువురు పూలమాలలతో ముంచెత్తారు. జిత్ చేసే కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్న కృష్ణారావుకి కళారత్న, ఏసుబాబుకి కళాబంధు బిరుదులిచ్చి సత్కరించడం అభినందనీయమని కుందా మాస్టారు అన్నారు. అనంతరం జిత్ మోహన్ మిత్ర ఆర్కెస్ట్రా 54వ వార్షికోత్సవం సందర్భంగా గానగాంధర్వ ముఖేష్ అవార్డుని సీనియర్ గాయకులు వీణం భాస్కర కోటేశ్వరరావుకి అందజేసి, ఘనంగా సత్కరించారు. శిష్టికరణ సేవాసమితి అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు పి గంగాధర్, ముఖ్య సలహాదారు బి ఆనందకుమార్, పోస్టల్ ప్రసాద్, డా.వంక బాలకృష్ణ, గుంటూరి శ్రీనివాస్, పిచ్చుక మహేష్,బషీర్, సూర్యసిద్ధాంతి, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ల నియామకం



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఏజెన్సీ ముఖ ద్వారమైన ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ కో-చైర్మన్లుగా జొన్నాడ వీరబాబు, వాగు రాజేష్ లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆదివారం ప్రతిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అటు గిరిజన, ఇటు మైదాన ప్రాంత ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందిస్తూన్న ఏలేశ్వరం ఆసుపత్రి వైద్యుల సేవలు అభినందనీయం అన్నారు. ఏలేశ్వరం ఆసుపత్రి అభివృద్ధికి, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా కృషి చేస్తామని నూతన కో-చైర్మన్లు జొన్నాడ వీరబాబు, వాగు రాజేష్ లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు టిడిపి నాయకులు అలమండ చలమయ్య, బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి, ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి, వైద్యాధికారులు వైద్యులు సిబ్బంది ఉన్నారు.

## బాలలతో వ్యాపార సంస్థల్లో పని చేస్తే కఠిన చర్యలు తప్పవు

### అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వి.శేఖర్



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఏలేశ్వరం, బాలలతో వ్యాపార సంస్థలలో పనికి పెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవని ఏలేశ్వరం అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వి.శేఖర్ అన్నారు. ఏలేశ్వరం కార్మిక శాఖ కార్యాలయం పరిధిలో ఉన్న నాలుగు మండలాలలో ఉన్న ప్రతి ఒక్క వ్యాపార సంస్థకు తప్పనిసరిగా లేబర్ లైసెన్స్ ఉండాలన్నారు. భవన నిర్మాణ కార్మికులు, రోజు వారి కూలీలు, పళ్ళ దుకాణదారులు తమ పేర్లను అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కార్యాలయంలో నమోదు చేయించుకుని ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు లబ్ది పొందవచ్చు అని ఆయన అన్నారు. అదేవిధంగా కొత్తగా ప్రారంభిస్తున్న భవన సముదాయాలు నిర్మిస్తున్నట్లుంటే తప్పకుండా ఒక శాతం లేబర్ సెస్ యజమానులు కట్టాలని తెలియజేశారు.

## జగన్ దుశ్చర్య... తిరుమల లడ్డూ అపవిత్రం

- అప్పటి టీటీడీ చైర్మన్... అధికారులపై చర్యలు తీసుకోవాలి
- రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- జాంపేట ఆజాద్ చౌక్ వద్ద జగన్ దిష్టిబొమ్మ దగ్ధం





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** హిందువులకు అతి పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూ విషయంలో జగన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) మండిపడ్డారు. తిరుమల లడ్డూలో జరిగిన కల్తీని నిరసిస్తూ స్థానిక ఆజాద్ చౌక్‌లో టీడీపీ బ్రాహ్మణుల ఆధ్వర్యంలో జగన్ ఫ్లెక్స్ దగ్ధం చేయడం జరిగింది. దీనికంటే ముందుగా వేద పండితులు టీటీడీ పవిత్ర కోసం వేద మంత్రాలు చదివారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ తిరుమల లడ్డూలో జరిగింది అపచారమని స్పష్టం చేశారు. తెలిసి చేసినా, తెలియక చేసినా తప్పే అని అన్నారు. వ్యాపార సంస్థగా, రాజకీయ పునరావాస కేంద్రంగా, వారికి కావలసిన పనులు చేయించుకునేందుకు టీటీడీని ఉపయోగించుకున్నారన్నారు. ఏద్కెనా మళ్లీ ప్రజల మనోభావాలను కాపాడే బాధ్యత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీసుకున్నారన్నారు. భవిష్యత్‌లో ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వైసీపీ అధికారంలోకి రాగానే ఇష్టానుసారంగా టీటీడీ బోర్డు సభ్యులను నియమించారన్నారని ఆరోపించారు. కనపడిన వారందరినీ ఎక్స్అఫిషియో సభ్యులుగా నియమించారని ఆక్షేపించారు. 'శ్రీవారి దర్శనం టికెట్లను ఇష్టారీతిగా విక్రయించుకున్నారని ఆరోపించారు. రాజకీయ ప్రయోజనాల కోసం టీటీడీని వినియోగించారని విమర్శించారు. 'వాళ్లు రాగానే నెయ్యి, ఇతర సరుకుల సరఫరాకు సంబంధించి రివర్స్ టెండర్ల పేరుతో నిబంధనలు మార్చారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, బ్రాహ్మణులు, అధిక సంఖ్యలో హిందువులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఎంపై చర్యలు తీసుకోవాలి

### గుడాల వివిఏ వెంకటరమణ డిమాండ్

**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం ఏపిఎం సయ్యద్‌పై చర్యలు తీసుకోవాలంటూ అమలాపురం పట్టణంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రజా సంఘాలు మహిళా సంఘాల ఆధ్వర్యంలో గుడాల వి ఓ ఏ గోసంగి వెంకటరమణ నిరసన ధర్నా చేపట్టారు. వెంకటరమణ మాట్లాడుతూ తమను వేధింపులకు గురిచేస్తూ విధులకు హాజరుకానివ్వకుండా అల్లవరం డ్వాక్రా ఏపిఎం షేక్ సయ్యద్ అడ్డుకుంటున్నారని, జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి, వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమం లో ప్రజా సంఘాలు, గుడాల డ్వాక్రా సంఘాలు పాల్గొన్నారు.



## పవన్ ప్రాయశ్చిత్త దీక్ష సాఫల్యానికి అభిషేక పూజలు

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఏడు కొండల వాడా క్షమించు అంటూ 11 రోజుల పాటు జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణెదల పవన్ కళ్యాణ్ ఆదివారం 12 తేదిన చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్ష సఫలం కావాలని కోరుతూ దుర్గాడ గ్రామంలో అభిషేక పూజలను సోమవారం విజయ వంతంగా పూర్తి చేసారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో జిల్లా జనసేన కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు నేతృత్వంలో పవన్ ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా జనసేన నాయకులు, జన సైనికులు ఈ అభిషేక పూజలను నిర్వహించారు. ఆలయం వద్ద ఉదయం 9 గంటలకు 11 కొబ్బరి కాయలు కొట్టి, కొణెదల పవన్ కళ్యాణ్ చేపట్టిన దీక్షలో ఆయనకు ఆరోగ్యం చేకూరాలని అర్చన, అభిషేకాలను పూజారులు చేశారు. ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ సమాజ అభివృద్ధి కొరకు హిందువుల మనోభావాలు దెబ్బతిన కూడదనే సదుద్దేశ్యంతో పవన్ కళ్యాణ్ ఈ 11 రోజుల దీక్షను చేపట్టారు అన్నారు. ఆయన దీక్ష సఫలం కావాలని ప్రజలందరూ భగవంతుని కోరాలని జ్యోతుల పిలుపును ఇచ్చారు. భారతదేశం తోపాటు ప్రపంచ హిందువులు అందరు కలియుగ దైవమైన వెంకటేశ్వరస్వామి లడ్డు ప్రసాదంను అమృత తుల్యంగా, పరమ పవిత్రంగా భావించే తిరుమల లడ్డు ప్రసాదం గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలకులు రివర్స్ ట్రెండరింగ్ పేరుతో వికృత పోకడల ఫలితంగా అపవిత్ర ఆవు నెయ్యి తిరుమల తిరుపతి దేవస్థానానికి సరఫరా చేసినందున హిందువుల మనోభావాలు దెబ్బతిన్న కారణంగా ధర్మో రక్షతి రక్షితః టధర్మాన్ని నీవు రక్షిస్తే అది నిన్ను రక్షిస్తుందిఊ అనే భగవద్గీత వాక్యంను అనుసరించి కొణెదల పవన్ కళ్యాణ్ వెంకటేశ్వర స్వామిని క్షమాపణ కోరుతూ దీక్ష చేపట్టారని జ్యోతుల శ్రీనివాసు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్గాడ గ్రామ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యా కమిటి చైర్మెన్ శాఖ నాగేశ్వరరావుటనాగుఊ, దుర్గాడ గ్రామ పంచాయతీ పాలకవర్గం వార్డు సభ్యులు వెలుగుల సతీష్, గుంద్ర సీతారాం, గొల్లపల్లి గంగా ఈశ్వరుడు, జనసేన నాయకులు మేడిబోయిన సత్తిబాబు, రావుల తాతారావు, జీలకర్ర కృష్ణ, మొగిలి శ్రీను, గాది చంద్రరావు, జ్యోతుల సీతారాంబాబు, వట్టూరి సత్యనారాయణ, శాఖ నాగేశ్వరావు, సాధనల చంటిరాము, గొల్లపల్లి దొరబాబు, కోలా రమణ, శాఖ సురేష్, వట్టూరి శ్రీను, గొల్లపల్లి నరసింహులు, కోలా నారాయణ, ఉమ్మిడి దొరబాబు, జ్యోతుల పెదశివ, గొల్లపల్లి శ్రీను, మంతిన గణేష్, చేసెట్టి భద్రం, రావుల వెంకటరమణ, అడపా కోటేశ్వరరావు, కీర్తి సూర్యనారాయణ, జ్యోతుల వాసు, అయినవిల్లి శ్రీను, పంక సుబ్బారావు, జీలకర్ర సూరిబాబు, జీలకర్ర శివ, జ్యోతుల గోపి, వెలుగుల వాసు, ఆకుల వెంకటస్వామి, కొరకుప్ప కామరాజు తదితరులు పాల్గొన్నారు.



## వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధులపై అవగాహన

**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఏలేశ్వరంలొ బేసిక్ మెడికల్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఏలేశ్వరంలో మండలం సర్వ సభ్య సమావేశం స్థానిక శ్రీ సాయి సుభా రెసిడెన్సీ హాలు నందు సంఘ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్యామ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కాకినాడ సిటి గ్యాస్ట్రో ఆధ్వర్యంలో డాక్టర్ అల్లు.రవికుమార్ గ్రామీణ వైద్యులని ఉద్దేశించి వైద్య విజ్ఞానం అందించారు వర్షాకాలములో ప్రబలే సీజల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, టైఫాయిడ్, డయేరియా వంటి వ్యాధులపై తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు ప్రస్తుతం ఫాస్ట్ ఫుడ్ యుగంలో ప్రతీ ఒక్కరు గ్యాస్ ట్రబుల్ సమస్యను ఎదుర్కొంటున్నారని ప్రతీ గ్రామీణ వైద్యుడు గ్యాస్ట్రిక్ సమస్యలపె అవగాహన కలిగి ఉండాలని తెలియజేస్తూ లివర్,పాంక్రియాస్ సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు వి.వి.కృష్ణారావు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు తమ పరిధిలో మాత్రమే ప్రాథమిక వైద్యమును అందించి ఆ తరువాత తమకు దగ్గరలో ఉన్న గవర్నమెంట్ ఆసుపత్రికి పంపించవలెనని తెలిపారు. గ్రామీణ వైద్యుడు పేరుకు ముందు కానీ పేరుకు చివరన కానీ ఎటువంటి డిగ్రీలు పెట్టకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో,పదిలంబెన్నబాబు,యస్.రామ లక్ష్మణరావు, వై.యస్.ఎన్.మూర్తి, ఎం.ఎల్.ఎన్.జనార్ధన్, చిట్టిబాబు, అతికినిశెట్టి తమ్మారావు, అప్పారావు, జె.సతీష్, కోనా. శ్రీను ,యస్. నాగేశ్వరరావు విచ్చేసారు.



## కుల అహంకార ప్రజా ప్రతినిధులను
# సంఘ బహిష్కరణ చేయాలి

- రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఫ్లెక్సీ చింపడం రాజ్యాంగ విరుద్ధం
- రఘురామకృష్ణంరాజు, పంతం నానాజీ లను కఠినంగా శిక్షించాలి:
- కె వి పి ఎస్ డిమాండ్



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉండి నియోజకవర్గంలో నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బి. అర్.అంబేద్కర్ ఫ్లెక్సీని చింపి అవమానపరచిన స్థానిక టీడీపీ ఎమ్.ఎల్.ఏ. రఘురామ కృష్ణరాజును మరియు తూర్పు గోదావరి జిల్లా కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజ్ సీనియర్ ప్రొపెసర్ దళిత డాక్టర్ ఉమామహేశ్వరరావుపై దాడి చేసి అవమానించిన జనసేన ఎమ్.ఎల్.ఏ. పంతం నామాజీలను వెంటనే అరెస్టు చేయ్యలని, ఇలాంటి కులహంకార చర్యలు అరికట్టాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం డిమాండ్ చేసింది. సోమవారం సాయంత్రం గోడిలంక అంబెద్కర్ నగర్ నందు కెవిపిఎస్ ఆధ్వర్యంలో జిల్లా కన్వీనర్ శెట్టిబత్తుల తులసిరావు అధ్యక్షతన నిరసన కార్యక్రమం ఏర్పాటు చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ ద్వారా నియమితులైన ప్రజా ప్రతినిధులు సామజిక సమానత్వం కోసం కృషి చేస్తూ అసమానతలు లేని పాలనలో బాగాస్వాములు కావలసిన వారు వెనుక బడిన దళిత కులస్తూలపై దాడులకు దిగటం, దూర్భాసాలాడటం అవమాన పరచటం, వారికి పదవులు సబబు కాదని అంబెద్కర్ ఫ్లెక్సీ ని చింపి నవ భారత రాజ్యాంగ నిర్మాతను అవమానపరచటం కులాహంకార దిగజారుడు చర్య గా భావిస్తున్నమని కెవిపిఎస్ డా.బి. అర్.అంబెడ్కర్ కోనసీమ జిల్లా కన్వీనర్ శెట్టిబత్తుల తులసిరావు అన్నారు. నేటి సమాజంలొ ప్రజాస్వామ్య పాలనా విలువలుకు ఇలాంటి సంఘటనలు తూట్లు పొడవటం లాంటిదేనని, ఈ చర్యలు రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధమని కూటమి ప్రభుత్వం ప్రస్తుతం రాష్టంలొ దళితులపై జరుగుతున్న దాడుల ఘటనల పై ప్రత్యేక దృష్టి పెట్టి అందుకు కారణమైన వారిని పదవుల నుండి భర్తరఫ్ చెయ్యాలని తులసిరావు కోరారు. కొత్త ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు కాలంలో కర్నూల్ జిల్లా ఆదోనిలో దళిత మహిళను ట్రాక్టర్ తో గుద్ది చేంపిన ఘటన మరువకు ముందే పెదకడుకురు మండలం కలుకుంట గ్రామ దళిత మహిళ గోవిందమ్మను స్తంబానికి కట్టి కొట్టిన ఘటన, వెల్దుర్తి మండలం రత్న పల్లి గ్రామంలొ దళిత యూవకులు గురిగింజ నాగరాజు తదితరులు పై ఇనుప రాడ్డులతో తలలు పగలుగొట్టిన కులహంకార దాడి ఘటన కడప జిల్లా ఒంటిమిట్ట మండలం పెన్న పేరురు గ్రామంలొ దళిత కులస్తుడు కదిరి ప్రభాకర్ పై జరిగిన దాడి ఘటన కాకినాడ జిల్లా గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామంలొ దళిత పెట పై దాడి చేసి ముమ్మిడివరపు అరుణ్ కుమార్ చెల్లే సుధాకర్ తదితరులు పై దాడి చేసిన సంఘటన సామర్లకోట మండలం పెద్ద బ్రమ్మదవం గ్రామంలొ దళిత యూవకుడు చాపల అజయ్ కుమార్ పై దాడి చేసిన సంఘటన గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం చింతల పూడి గ్రామంలొ దళితులు స్మశాన వాటికి స్థలం అక్రమనకు పాల్పడటం పలు చోట్ల అంబెద్కర్ విగ్రహలు పై దాడులు చెయ్యటం కూటమి ప్రభుత్వం వంద రోజులు గడిచే లోపు పదుల సంఖ్యలో దళితులపై దాడిలు జరగటం కూటమి ప్రభుత్వం గత జగన్ మోహన్ రెడ్డి పాలనలో దళితుల పై జరిగిన అరాచకాలుతో పోటీ పడుతున్నట్టుంది తప్ప ఎలాంటి మార్పు లేదు అని అన్ని పార్టీలు దళితులను ఓటు బ్యాంక్ రాజకీయ ప్రయోజనం కోసం వాడుకుంటున్నాయని దళిత కులాల ప్రజలను మోసం చెస్తున్నాయని, గెలిచిన తరువాత కులహంకారన్ని ప్రదర్శిస్తున్నాయని ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం దళితులపై దాడులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుని విధంగా ద్రుష్టి పెట్టి దళిత కులాలకు రక్షణ కల్పించాలని, జరిగిన సంఘటనలు పై ద్రుష్టి చారించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందస్తూ చర్యలు పటిష్టంగా చేపట్టాలని కెవిపిఎస్ డిమేండ్ చేసింది.మళ్ళీ ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే తగిన మూల్యం తప్పదని తులసిరావు ప్రభుత్వన్ని హేచ్చరిస్తూ గోడిలంక అంబెద్కర్ మందిరం వద్ద నిరసన వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలొ కుంచె చంద్రరావు కటారి చంద్రరావు శెట్టిబత్తుల బాలకృష్ణ మూర్తి వడ్డి సుబ్బారావు కొనుకు శ్రీను .బళ్ళ సత్యనారాయణ ఎస్. శ్రీనువాసరావు రొక్కల నవీన్ ఎస్. ఎడుకొండలు. ఎన్ బాలయోగి తదితరులు పాల్గొన్నారు.

## 100 రోజుల కూటమి పాలనలో సాధించిన ఘనకార్యం..
# క్వార్టర్ 99/-లకే అంటున్న చంద్రబాబు..

- ఇది మంచి ప్రభుత్వం అని కూటమి నేతలే పోస్టర్‌ను ఆవిష్కరించుకోవటం విశేషం..
- చంద్రబాబు విజన్ సూపర్ అంటు పదే పదే కితాబులిస్తున్న పవన్ కళ్యాణ్ కు పార్టి అవసరం ఉందా !
- తిరుమల లడ్డు ప్రసాదంలో కల్తీపై చంద్రబాబు దోషులపై చర్యలు చెప్పడతారా
- మేడా శ్రీనివాస్, ఘాటు ప్రశ్న



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** క్వార్టర్ 99/- లకే అన్నట్టు ముందు ముందు కండోమ్ 2/- లకే అనే పథకం పెట్టి అది కూడా అభివృద్దే నంటారేమో నని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ఆశ్చర్యం వ్యక్త పరిచారు. ఈ సంధర్బంగా అయన మాట్లాడుతూ చంద్రబాబు పాలన 100 రోజులు సందర్బంగా ఆంధ్రప్రదేశ్ ప్రగతికి సంబందించి ముఖ్యమంత్రి స్థాయిలో అభివృద్ధి కోసం చెప్పటం మాని 99/- లకే క్వార్టర్ బాటిల్ అమ్మకం జరిపిస్తాం అని చెప్పుకోవటం బాదాకరమని ,ఒక ముఖ్యమంత్రి స్థాయిలో అభివృద్ధి ,భవిష్యత్ పట్ల ప్రణాళికలు తెలపాలని,సంపద వృద్ధి పై దృషి సారించాలని,నష్ట పోయిన ఆంధ్రులకు భరోసాగా నమ్మకం కల్పించాలని , కార్పొరేట్ మీడియా ఒక అడుగు ముందుకేసి " క్వార్టర్ 99/- లకే " నంటు కార్పొరేట్ మీడియా ప్రధాన వార్తగా ప్రచురించటం ఉగ్రవాద సాహిత్యాలను మైమరిపిస్తున్నట్టు వుందని, యువతకు బావితరాలకు ఈ తరహా పాలనతో ఆంధ్రప్రదేశ్ కు భవిష్యత్ ఉంటుందా ! అనే సంధిగ్ధంతో యువతి, యువకులు తీవ్ర ఆందోళనకు గురైతున్నారని , అబద్దాలను అద్దంలో చూపిస్తు కార్పొరేట్ మీడియా ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ పై విషపు వార్తలు ప్రచారం చేయటం అక్షర ఉన్మాద చర్యగా బావించాలని , ముఖ్యమంత్రి 100 రోజుల్లో ఏమి చేశారు అని ప్రశ్నించారు. తిరుమల లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిపారనే వార్తల పట్ల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి అశేష భక్తులు తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారని ,ఆ వార్త లో నిజమేంత అనేది ముఖ్యమంత్రి చంద్రబాబు రాజకీయాలకు తావు లేకుండా తక్షణమే ఒక లెజెండ్రి కమిటీని నియమించి భాద్యులపై కఠిన చర్యలు చేపట్టాలని, గతంలో శ్రీ వారికి చెందిన పింక్ డైమండ్ దొంగిలించబడిందని చంద్రబాబు, జగన్ పార్టీలు చేసుకున్న ప్రత్యేరోపణల్లో నిజాలను ప్రజలకు తెలియ చేయాలని, శ్రీ వారి పింక్ డైమండ్ ఎక్కడుందో నాకు తెలుసును, ఒక ఐజీ స్థాయి అధికారి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో కలిసి నప్పుడు నాకు చాలా రహస్యంగా చెవిలో చెప్పా రని పవన్ కళ్యాణ్ చెప్పుకున్నారని, ప్రస్తుతం ఇప్పటి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరోజు చాలా బాహటంగా చెప్పిన ఘటనను నేడు అధికారిక హొదాలో నిరూపించాలని, పవన్ కళ్యాణ్ ఆ నాటి మాటలు నిజమైతే పింక్ డైమండ్‌ను అప్పగించే విధంగా పవన్ ప్రభుత్వానికి సహకరించాలని, మరో నేత విజయసాయి రెడ్డి పది అడుగులు ముందుకేసి పింక్ డైమండ్ చంద్రబాబు ఇంట్లో వుందని ఇంట్లో ఎక్కడ దాచారో కూడా నాకు తెలుసునని తనకు అవకాశం ఇస్తే చూపిస్తానని భహిరంగ సవాల్ చేసారు. శ్రీ వారిని రాజకీయ ఆరోపణలకు వేదికగా చేసుకుంటున్న వ్యాపార రాజకీయ శక్తులకు శ్రీ వారి భక్తులే తగిన గుణపాఠం చెబుతారు.

పదే పదే చంద్రబాబు విజన్ సూపర్ అని బారి ఉపన్యాసాలు గుప్పిస్తున్న పవన్ కళ్యాణ్ ముసుగు తొలగించుకుని జనసేన పార్టిని తెలుగుదేశం పార్టిలో విలీనం చేస్తే బాగుంటుందని, ఆంధ్రులు విసిగిపోయి మోసపోయి వున్నారని, రాజకీయ ఊసరవెల్లిల వలే నిరంతరం ఆంధ్రులను మోసం చేయొద్దని ప్రాధేయపడుతున్నాము. 100 రోజులు పాలన విజయోత్సవం లో 99/- రూ లకే క్వార్టర్ బాటిల్ ధర అంటు కూటమి నేతలు ఆంధ్రప్రదేశ్ ప్రజలను ఉద్దరించినట్టు ప్రచారం చేసుకోవటం బాధాకరమని, ఈ పాలకులు తీరు చూస్తుంటే ముందు ముందు 2/- రూ లకే కండోమ్ సరఫరా చేస్తాం . అందుకోసం కామసూత్ర పథకాన్ని ప్రారంభిస్తున్నాం అని ,ఇదే మంచి ప్రభుత్వం అని చాటుకోవటం సిగ్గుచేటు అని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ఆక్షేపణ వ్యక్త పరిచారు. సభకు అర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో అర్పిసి సెక్యూలర్స్ సర్వశ్రీ డి వి ఆర్ మూర్తి, సిమ్మా దుర్గారావు, దూడ్డే త్రినాద్, ఎం డి హుస్సేన్,దూడ్డే సురేష్,వర్ధనపు శరత్ కుమార్,వాడపల్లి జ్యోతిష్, కారుమూరి యుగంధర్, బత్తెన శివన్నారాయణ, సుంకర వెంకట భాస్కర రంగారావు, గుడ్ల దుర్గా ప్రసాద్, బసా సోనియా,ఆకుల మాణికాంత్, మాసా అప్పాయమ్మ, నాగూరి అన్నపూర్ణ, శీరపు పురందేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ముఖ్యమంత్రి సహాయనిధికి
# రూ.25 లక్షల విరాళం

- ముున్ముందు మరింత సహకారం అందిస్తాను
- తాళ్లూరి పంచాక్షరయ్య వెల్లడి



**భద్రాద్రికొత్తగూడెం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధికి తాళ్లూరి పంచాక్షరయ్య ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 25 లక్షలు విరాళం అందజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి 25 లక్షలు చెక్కును అందించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో ఏపీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని , దాంతో వారికి సహకరించాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళం అందించినట్లు తాళ్లూరి చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు తాళ్లూరి పంచాక్షరయ్య తెలిపారు. మున్ముందు మరింత సహకారం అందిస్తామని వివరించారు. వరద బాధితుల కోసం సహాయం అందించిన ట్రస్ట్ బాధ్యులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి ఛారిటబుల్ ట్రస్టు డైరెక్టర్ వల్లూరుపల్లి వంశీకృష్ణ, బూర్గంపాడు సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, తూము రామిరెడ్డి పాల్గొన్నారు.

## అంగరంగ వైభోగంగా గంగాలమ్మ తెప్పోత్సవం

పాల్గొన్న శాసన సభ్యులు బత్తుల & తెదేపా ఇంచార్జ్ బొడ్డు

**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం, సీతానగరం గ్రామంలో అంగ రంగ వైభవంగా గంగాలమ్మ తల్లి తెప్పోత్సవం జరిగింది. ఈ తెప్పోత్సవంలో రాజానగరం నియోజకవర్గం శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ, రాజానగరం నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ & రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఆదిత్య ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లచే ఆర్ట్స్ కాలేజీలో స్వచ్ఛత హి సేవ






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలల కు చెందిన 120 మంది ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు గవర్నమెంట్ ఆర్ట్స్ కళాశాలలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం, అత్యుత్సాహంతో, చురుకుగా పాల్గొన్నారు. అక్కడున్న పనికిరాని చెట్లను,వ్యర్థ పదార్థాలను, పిచ్చిమొక్కలు, ముళ్ళకంపలను తొలగించి,ప్లాస్టిక్ ను ఏరివేసి, చెత్తంతా ఒక ప్రక్కన వేసి,విశాలమైన దారిని రూపొందించి, ఆ ప్రాంగణాన్ని శుభ్రపరిచారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పాల్గొని ఆర్ట్స్ కళాశాలను శుభ్రపరచాలి అని ఒక్క మాట డాక్టర్ జి. వి .ఎస్ నాగేశ్వరరావుతో చెప్పగానే వెంటనే 120 మంది వాలంటీర్లతో 400 మీటర్ల ట్రాక్ లోని పిచ్చి మొక్కలు ,చెత్తను తొలగించి,శుభ్రపరిచారనీ మెచ్చుకున్నారు. ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ బి హెచ్.వి.రమాదేవి విద్యార్థిని విద్యార్థులు పంపించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు చెప్పాలి అనగానే,ఆ మాటకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ గురుబ్రహ్మ గురువిష్ణు శ్లోకాన్ని చెప్పి , నిరంతరం వీళ్ళతోనే ఉంటూ వీళ్ళని ఇలా తయారుచేసిన మీకు కృతజ్ఞతలు చెప్పాలని,ఇంత విలువైన సేవలు చేయడం సంతోషకరం అని వినమ్రంగా మాట్లాడారు.అన్ని కళాశాలల్లో ఆదిత్య డిగ్రీ కళాశాల అత్యంత ప్రత్యేకమైనదని, డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి స్ఫూర్తితో ఎప్పుడు చూసినా ఏదో ఒక సామాజిక , ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూనే ఉంటారనీ,ఇది అత్యంత ఆనందకరమని తెలిపారు. ఆదిత్య అన్ని రంగాలలో ముందు ఉండడమే గాక ఆర్ట్స్ కళాశాల విద్యార్థులకు కూడా వీరు స్ఫూర్తిదాయకులని తెలిపారు. వచ్చే వారం నుండి ఈ విద్యార్థినీ విద్యార్థుల తో పాటు తాను కూడా పాల్గొంటాననీ , ప్రస్తుతం ఆరోగ్య సమస్య వలన ఈ రోజు పాల్గొనలేకపోయానని తెలిపి ప్రతి ఒక్కరిని అభినందించారు.ఈ కార్యక్రమం లో ఆర్ట్స్ కళాశాల ఎన్.ఎస్.ఎస్,ఎన్,సి.సి విద్యార్థులు మరియు వారి ప్రిన్సిపాల్ ఆర్. కె.రామచంద్ర కూడా పరిశ్రమించడం విశేషం.ఈ కార్యక్రమానికి రాజమండ్రి ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి, ఓఎన్జిసి ఉద్యోగి సేవరత్న ఎల్.శ్రీనివాస రాజు, ఎఫ్.ఎస్.ఎస్ సుధాకర్ పట్నాయక్, పి.వి.యస్. కృష్ణారావు,ఎన్.డి.ఎ.కూటమి సభ్యులు,తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్. ఎస్ పి.ఓలు డాక్టర్ జి.వి.ఎస్. నాగేశ్వరరావు, పోలుగంటి సాయి పాల్గొన్నారు. ఆదిత్య ప్రిన్సిపాల్స్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ప్రోగ్రాం ఆఫీసులను అభినందించారు.

## వడ్డే ఓబన్న జయంతిని
# ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

- భద్రాచలంలో ఓబన్న విగ్రహం ఏర్పాటుకు సహకరించండి
- ఎమ్మెల్యే తెల్లంకు వినతి పత్రం అందించిన వడ్డెర సంఘం

**భద్రాచలం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్వాతంత్ర సమరయోధుడు, దేశ స్వాతంత్ర్యం కోసం గొప్ప పోరాటం నడిపిన వడ్డెర జాతి ఆణిముత్యం వడ్డే ఓబన్న జయంతిని ప్రభుత్వం జనవరి 11న ఘనంగా నిర్వహించాలని , అధికారికంగా ఉత్సవాలు జరపాలని వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు తురక లక్ష్మయ్య ఆధ్వర్యంలో వడ్డెర సోదరులు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావును క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలో దాదాపు 1000 కుటుంబాలు వడ్డెర సోదరులు ఉన్నారని వారి ఆత్మ గౌరవానికి ప్రతీకగా స్వాతంత్ర సమరయోధులు వడ్డెర జాతి ఆణిముత్యం వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని దానికి పూర్తి సహకారం అందించాలని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావును కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ వడ్డెర సంఘం గౌరవ అధ్యక్షులు గుంజ బాబు, డివిజన్ అధ్యక్షులు గుంజా ఏడుకొండలు, డివిజన్ ఉపాధ్యక్షులు వల్లెపు శ్రీను, పిట్టల శివ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులు చదువుతో పాటు
# ఆటలలో నైపుణ్యం సాధించాలి



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** నేటితరం పిల్లలు చదువులతోపాటు ఆటలకు కూడా సమయం కేటాయించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు.సోమవారం ఉదయం రామచంద్రపురం శ్రీకృత్తివెంటి పేర్రాజు పంతులు క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బాస్కెట్ బాల్ సబ్ జూనియర్ బాలుర బాలికల ఛాంపియన్షిప్ అండర్ 13 ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో ఆటలు కూడా అంతే ముఖ్యమని అన్నారు.ప్రస్తుతం చాలా ప్రైవేటు పాఠశాలలలో పిల్లలు ఆడుకోవడానికి ఆట స్థలాల లేవని,కొన్ని చోట్ల అయితే ఏకంగా కమర్షియల్ కాంప్లెక్స్ లో పాఠశాల నిర్వహిస్తున్నారు అన్నారు.నేటి తరం పిల్లలు ఆటలకు సమయం కేటాయించక,శారీరక శ్రమ తక్కువ అవడంతో చిన్నతనంలోనే బీపీ షుగర్ వంటి రోగాల బారిన పడుతున్నారన్నారు. ఆటలు ప్రాముఖ్యత మీద పాఠశాలల యాజమాన్యాలు అవగాహన పెంచుకుని పిల్లలు ఆటలు ఆడే విధంగా ప్రోత్సహించాలన్నారు. క్రీడలలో ఎవరో ఒక్కరే లేదా ఒక టీం మాత్రమే విజేతగా నిలుస్తుందని ఆ విషయాన్ని ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటూ క్రీడా స్ఫూర్తితో మెలగాలని ఆయన సూచించారు. పిల్లలు ప్రతిరోజు కనీసం రెండు గంటలు క్రీడలకు సమయం కేటాయించాలని సూచించారు. క్రీడల్లో ఉన్నతంగా రాణించిన వారికి స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలిపారు. అనంతరం కాసేపు మంత్రి పిల్లలతో కలిసి బాస్కెట్బాల్ ఆడారు. ఉమ్మడి ఈస్ట్ గోదావరి జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్,ఛాంపియన్షిప్ నిర్వాహకులు గన్నమని చక్రవర్తి మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి వివిధ గ్రామాల నుంచి 14 బాలుర టీములు 8 బాలికల టీంలు సబ్ జూనియర్ బాస్కెట్బాల్ ఛాంపియన్షిప్‌లో పాల్గొనడానికి వచ్చాయని వీరిలో మంచి ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులను గుర్తించి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్థాయిలో టీమును ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లాస్థాయి టీము త్వరలో రాష్ట్రస్థాయిలో నిర్వహించే ఛాంపియన్షిప్లో పాల్గొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, బాస్కెట్ బాల్ ఛాంపియన్షిప్ నిర్వాహకులు ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజా ఆశయ సాధనకు గడప దాటాను.. రుణపడి ఉంటాను..

- ఉప ప్రణాళికను ఐదో షెడ్యూల్లో చేర్చాలి
- ఉప ప్రణాళికను ఐటిడిఏలో చేర్చాలి
- ఈ మేరకు హైకోర్టు తీర్పును అమలు చేయాలి
- పెదమల్లాపురంలో ఏపీఓ కార్యాలయం ఏర్పాటు
- శంఖవరం - వేళంగి బస్సును పునరుద్ధరించాలి
- గిరిజన ప్రజల సమస్యలన్నీ పరిష్కరిస్తా
- ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ హామీ






**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రత్తిపాడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ బాధ్యులు, స్వర్గీయ వరుపుల రాజా ఆశయ సాధనే లక్ష్యంగా ఆయన వారసురాలిగా ఇంటి గడప దాటి ప్రత్యక్ష రాజకీయ క్షేత్రంలోకి తద్వారా ప్రజా జీవితాల్లోకి వచ్చానని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పేర్కొన్నారు. మీరంతా రాజాపై ప్రేమాభిమానాలు, సానుభూతి, నాపై నమ్మకం తోనే నాకు ఎమ్మెల్యేగా ఇంతటి ఘన విజయాన్ని అందించారు. మీ నమ్మకాన్ని ఎప్పటికీ నేను వమ్ము చేయను. మీకు నా జీవితాంతం రుణపడి ఉంటాను అని ఎమ్మెల్యే అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఎన్.డి.ఏ. ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తి చేసుకున్న విజయోత్సవ సంబరాలను పురస్కరించుకుని కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం పెదమల్లాపురంలోని మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజు కళా వేదికపై "ఇది మంచి ప్రభుత్వం - ప్రజా వేదిక" కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 10 గంటలకు నిర్వహిం చారు. తొలుత ఇది మంచి ప్రభుత్వం కర పత్రాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. వాటిని వేదికపై ఆసీనులైన పార్టీ పెద్దలకు, సభికులకు పంచారు. ఈ సందర్భంగా సభకు హాజరైన గిరిజన ప్రజానీకాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. శంఖవరం మండ లం ఉప ప్రణాళికా ప్రాంత గిరిజన గ్రామాల ప్రజలకు వరుపుల రాజా ఏవిధమైన సేవలను అందించాలని ఆశించించారో ఆ లక్ష్యాలను ఆయన తరఫున నేను పూరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మీ ఇంటి ఆడబిడ్డగా ప్రతీ ఇంటి సమస్యనూ పరిష్కరి స్తానన్నారు. ఇందులో భాగంగానే వేళంగి పంచాయతీకి రూ. 10, లక్షలు, పెదమల్లాపురం పంచాయతీకి రూ. 15 లక్షలూ తొలి విడతగా మంజూరు చేస్తున్నాను. ఈ నిధులతో మీ గ్రామంలో తొలుత అత్యవసరమైన కాంక్రీటు సిమెంట్ రోడ్లను నిర్మించుకోండి అని ఎమ్మెల్యే సూచించారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ఉపప్రణాళికా ప్రాంతం 59 గిరిజన గ్రామాలను రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్లో చేర్చాలని, ఈ 59 గిరిజన గ్రామాలనూ కలిపి పెదమల్లాపురం కేంద్రంగా గిరిజన మండలాన్ని ఏర్పాటు చేయాలని, ఈ మేరకు రాష్ట్ర ఉన్నత ధర్మాసనం లోగడ ఇచ్చిన తీర్పును అమలు చేయాలని, ఈ గిరిజన గ్రామాలు అన్నింటిని పూర్వం మాదిరిగా రంపచోడవరం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ పరిధిలో తిరిగి విలీనం చేయాలని, రంపచోడవరం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థకు అనుబంధంగా మా గిరిజన గ్రామాలకు శంఖవరం కేంద్రంగా సహాయక పథకం సంచాలకుల (ఏపిఓ) కార్యాలయం ఒకప్పుడు ఉండేదని, కొన్నేళ్ళ క్రితం దానిని రద్దు చేసారనీ, ఈ కార్యాలయాన్ని యథావిధిగా పెదమల్లాపురంలో పునరుద్ధరించా లనీ, శంఖవరం - వేళంగి రోడ్డు పునర్నిర్మాణాన్ని 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మధ్యలో ఆపివేసారనీ, తక్షణం దానిని ముందుగా హామీ ఇచ్చినట్టు శంఖవరం వరకూ నిర్మించి వినియోగంలోకి తేవాలనీ, ఈ రెండు గ్రామాల మధ్య దశాబ్దాల కాలం క్రిందట నిలిపి వేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సు ప్రజా రవాణాను కూడా పునరుద్ధరించాలనీ, గ్రామాల్లో అంతర్గత రోడ్లను నిర్మించాలనీ ఒకప్పటి ఘాట్స్ స్వచ్ఛంద సంస్థ సంచాలకుడు జర్తా ముసలయ్య, గిరిజన హక్కుల సాధన సంఘం కార్యదర్శి బూసరి బాలరాజు, మరికొంత మంది ప్రజానీకం ముక్త కంఠంతో ప్రజా వేదికలో తమ గాంతును వినిపించారు. విజ్ఞాపన పత్రాలను అందించి సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే బృందాన్ని కోరారు. ఈ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే సత్యప్రభ సానుకూలంగా ప్రతిస్పందిం చారు. ప్రతీ ప్రజా సమస్యనూ కాలానుగుణంగా ఐదేళ్ళలోపు దశల వారీగా పరిష్కరించు కుందాం అన్నారు. కూటమి ప్రభు త్వం నిధులు లేమితో ఉన్నప్పటికీ ప్రజలు అందరి సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. ప్రత్యేక గిరిజన మండలం ఏర్పాటుకు హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రతిని తనకు ఇస్తే విషయాన్ని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఏర్పాటుకు కృషి చేస్తాను అన్నారు. బస్సును పునరుద్ధరిస్తామని, ఇప్పటికే బస్సు ట్రయల్ రన్ పూర్తి చేసాం అన్నారు. పెదమల్లాపురం, వేళంగి రెండు గిరిజన పచాయతీల్లో రోడ్ల నిర్మాణానికి రూ. 35,000,00 మంజూరు చేసాను అన్నారు. మండల తాహసిల్దార్ ఎస్.పోతురాజు, పర్వత సురేష్ ప్రసంగించారు. దీనికి ముందు విజయ వంతమైన వంద రోజుల కూటమి ప్రభుత్వ పాలనను పురస్కరించుకొని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, పూర్వపు ఉభయ గోదావరి జిల్లాల తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత పర్వత సురేష్, ఎన్.డి.ఏ. శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే మొక్కలను నాటారు. "ఇది మంచి ప్రభుత్వం" కర పత్రాలను, స్టిక్కర్లనను ఎమ్మెల్యే గ్రామంలోని ఇండ్లకు, గోడలకు అంటించారు. మండల అభివృద్ధి అధికారి గరగా శివ రామకృష్ణయ్య, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బద్ది రామా రావు, కార్యదర్శి ఉల్లి వీరభద్రరావు, నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు కీర్తి వెంకట సుభాష్, మాజీ జెడ్పీటీసీ సభ్యురా లు బచ్చల గంగతో పలువురు అధికారులు, ఎన్.డి.ఏ. శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.

---

### ట్రాక్టర్ వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించిన

## సర్పంచ్, ఓఎన్జిసి అధికారులు






**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామపంచాయతీకి గ్రామ ప్రజల అవసరాల నిమిత్తం ఓఎన్జిసి సంస్థ సి ఎస్ ఆర్ నిధులతో సమకూర్చిన " ట్రాక్టర్ వాటర్ ట్యాంక్" ను సోమవారం ఉదయం 10 గంటలకు బోడసకుర్రు గ్రామ సర్పంచ్ రొక్కాలవిజయలక్ష్మి ఆధ్వర్యంలో దేవి సెంటర్ లొ ఉన్న " శ్రీ విజయ కనకదుర్గ దేవి 'ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంత రం రాజమండ్రి ఓఎన్జిసి ఎసెట్ మేనేజర్ శాంతన్ దాస్.., ఎసెట్ సపోర్టింగ్ మేనేజర్ జి .శ్రీనివాస్ జిజిఎమ్, హెడ్ హెచ్ ఆర్ ఆర్ ఎస్ రామారావు చేతుల మీదుగా ప్రారంబొత్సవం చేసి గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు పొట్టు పోతి పోచమ్మ, చింతం శ్రీను, బస్వాని అమరావతి, ఐల నాగేశ్వరరావు, జనసేన పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులురోళ్ల శ్రీను, నాయకులు ఎలకతూరి గోపాలరావు, దొమ్మేటి బావ అన్న, రోళ్ళ అంజిబాబు, ఫీల్డ్ అసిస్టెంట్ బొంతు శ్యాంప్రసాద్,పంచాయతీ కార్యదర్శి సింగంపల్లి దుర్గా శ్రీను, జల్లి వెంకటేశ్వరరావు, మోసుగంటి దుర్గారావు, విప్పర్తి రామకృష్ణ, పల్లి సత్యనారా యణ, అంగనవాడి టీచర్లు, హెల్త్ డిపార్ట్మెంట్, డ్వాక్రాయని మీటర్లు, వీఆర్వోలు, సచివాలయ ఉద్యోగులు, వివిధ డిపార్ట్మెంట్లు ఉద్యోగులు పాల్గొన్నారు.

### యెంట్రుకోనలో ఎన్ఆర్జిఎస్

## సామజిక తనిఖీ గ్రామ సభ



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలం యెంట్రుకోన గ్రామ పంచాయతీ కార్యాలయం లో గ్రామ సర్పంచ్ తిక్కిరెడ్డి శ్రీనివాస్ అధ్యక్షుత న ఎన్ ఆర్ జి ఎస్ ప్రత్యేక అధికారులు సమక్షంలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామజిక తనిఖీ గ్రామసభ జరిగింది. ఈ కార్యక్రమం లో మేట్స్ మరియు ఎక్కువ సంఖ్యలో కూలీలు పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతు జరిగిన ఆర్థిక సంవత్సరం సంబంధించి మన గ్రామం నకు ప్రభుత్వం నుంచి వచ్చిన పనులను ప్రత్యేక అధికారి ద్వారా సామజిక తనిఖీ చేయటం జరిగింది. మేట్స్, కూలీలు 100 రోజులు పని దినాలు ను సక్రమంగా ఉపయోగించుకోవాలని, మీరు ఎక్కువ మంది ఎక్కువ పని దినాలు ఉపయోగించుకుంటే గ్రామంనకు ఎక్కువ గ్రాంట్స్ వస్తాయని సర్పంచ్ తిక్కిరెడ్డి శ్రీనివాస్ తెలియపరిచారు. ఈ కార్యక్రమం లో ఎన్ ఆర్ జి ఎస్ అధికారులు, గ్రేడ్ ఫైవ్ సెక్రటరీ జ్యోతి ప్రియా , పంచాయతీ పాలక వర్గం సభ్యులు, సచివాలయం ఉద్యోగస్తులు, హెల్త్ డిపార్ట్మెంట్, గ్రామ పెద్దలు, ఫీల్డ్ అసిస్టెంట్, మేట్స్, ఎక్కువ సంఖ్యలో కూలీలు మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

---

## ప్రజా సంక్షేమ పథకాలు చివరి లబ్ధిదారునికి చేరేలా చిత్తశుద్ధితో అమలు

- సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అయిన సందర్భముగా ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రాధాన్యత క్రమంలో నెరవేర్చుతూ వాటి ప్రయోజనాలను ప్రజలకు అందించి ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకోవడం జరుగుతుందని సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు పేర్కొన్నారు.సోమవారం స్థానిక 6,31,32,33, 30 డివిజన్లకు సంబంధించి అజాద్ చౌక్ జంక్షన్ వద్ద స్థానిక నాయకులు అధికారులతో కలిసి ఏర్పాటుచేసిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు ముఖ్య మంత్రిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెడుతూ చివర లబ్ధిదారుని వరకు చేరుకునే విధంగా చిత్తశుద్ధితో అమలు చేస్తుందన్నారు. అందుకు నిదర్శనం ఇచ్చిన హామీలను నిలబెట్టు కోవడంలో ఈ వంద రోజులు పాలన దానికి ఉదాహరణ అన్నారు. ఒకవైపు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, మరోవైపు అన్న క్యాంటీన్లు,గత ప్రభుత్వం రైతు వద్ద కొన్న ధాన్యానికి బకాయిలను చెల్లించకపోతే, నేడు ఆ బకాయిలు కూటమి ప్రభుత్వం చెల్లించిందని స్పష్టం చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా చూసేందుకు ఆంధ్రప్రదేశ్ పౌరులు కీలక పాత్ర పోషించడం జరిగిందన్నారు.ఏ ఒక్కరూ ఇబ్బంది పడవద్దు అని గత ప్రభుత్వం చేసిన బకాయిలన్నింటిని కూటమి ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పడి 100 రోజుల్లో సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించేందుకే ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాల ద్వారా ప్రజా వేదికలను నిర్వహిస్తు న్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి భవిష్యత్తులో కూడా మీ సహాయ సహకారాలు,మీ అభిమానం ఇదే విధంగా కొనసా గాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో నగరకు పాలకు సంస్థ అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### పి.డి,పి.ఈ.టి ట్రైనింగ్ పొందిన

## ఆదివాసి పట్టభద్రులకు ఉచిత డీఎస్సీ కోచింగ్ ఇవ్వాలి


- ఐటిడిఏ,పిఓ కట్టా సింహాచలంకు వినతిపత్రం అందజేసిన ఆదివాసి జేఏసీ నాయకులు



**రంపచోడవరం, విశ్వం వాయిస్ న్యూస్:** పి.డి,పి.ఈ.టి ట్రైనింగ్ పొందిన ఆదివాసి పట్టభద్రులకు రంపచోడవరం ఐటీడీఏ ఆధ్వర్యంలో ఉచిత డీఎస్సీ కోచింగ్ ఇప్పించాలని మరియు వివిధ సమస్యలపై రంపచోడవరం ఐటిడిఏ పిఓ కట్టా సింహాచలం కు వినతి పత్రం అందజేసామని ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా తెల్లం శేఖర్ మాట్లాడుతూ పిడి, పిఈటి ట్రైనింగ్ పొందిన ఆదివాసి పట్టభద్రులకు రంపచోడవరం ఐటీడీఏ ఆధ్వర్యంలో ఉచిత డీఎస్సీ కోచింగ్ మరియు వసతి కల్పించి స్టడీ మెటీరియల్ అందజేయాలని, ఉపాధ్యాయ ట్రైనింగ్ పొందిన ఆదివాసి నిరు ద్యోగులకు ప్రత్యేక ఆదివాసి డిఎస్సి ప్రకటించాలని, వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఎస్టి బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, ఆశ్రమ పాఠశాలలో ఏఎన్ఎం పోస్టులు భర్తీ చేయాలని, షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియమకాల చట్టం ప్రకటించాలని, టీచర్ ట్రైనింగ్ పొందిన ఆదివాసి పట్టభద్రులందరికీ ఉచిత డీఎస్సీ కోచింగ్ రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటు చేయాలని, క్రాఫ్ట్, మ్యూజిక్,ఆర్ట్ జనరేట్ డిఎస్సిలో కలిపి తీయాలని, మరియు మారుమూల గ్రామాలకు తారు రోడ్లు మంజూరు చేయాలని, దేవీపట్నం మండల పరిధిలోని వెలగపల్లి గ్రామం వద్ద ఉన్న సీత పల్లి వాగుకు బ్రిడ్జి నిర్మించాలని మొదలైన సమస్యలపై రంపచోడవరం ఐటీడీఏ పీఓ కట్టా సింహాచలం కు ఆదివాసి పట్టా భద్రులు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశా మని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర, ఆదివాసి సంక్షేమ మరియు సాంస్కృతిక సంఘం జిల్లా అధ్యక్షులు మడకం వరప్రసాద్ దొర,కె.కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమార్కులకు వత్తాసు పలుకుతున్న రెవెన్యూ అధికారులు

- కలెక్టర్ దృష్టికి కోటికేశవరం సమస్య



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** బాధితులకు బాసటగా ఉండవలసిన ప్రభుత్వ అధికారులు రాజకీయ ఒత్తిడితో బాధిత కుటుంబాన్ని వేధిస్తున్నారంటూ కోటి కేశవరం గ్రామానికి చెందిన నల్లమాటి చంటమ్మ కుటుంబం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కోటికేశవరం గ్రామానికి చెందిన నల్లమాటి బెన్నీకి 1994లో ప్రభుత్వం పట్టా నెంబర్ 136 పేరుతో మూడు సెంట్లు స్థలాన్ని కేటాయించింది. అప్పటినుండి ఆ స్థలంలో నివాసం ఉంటూ విద్యుత్, ఇంటి పన్ను కొళాయి పనులు చెల్లిస్తూ జీవనం సాగిస్తున్నారు. సెంట్నురలో బెన్నీ నివాసం ఉంటూ, మరో సెంటర్లో తన తల్లి పాక వేసుకొని నివాసం ఉంటుంది. ఇటీవల స్థల యజమాని బెన్నీ, తన తల్లి చనిపోవడంతో అదే కుటుంబానికి చెందిన నల్లమాటి వెంకటేశ్వరరావు బెన్నీ తల్లి నివాసం ఉండే సెంట్నుర స్థలంపై కన్నేసి కారు షెడ్డు నిర్మాణానికి అక్రమ నిర్మాణం చేయబోయాడని, ఆ స్థలం మాది అంటూ చెంటమ్మ, భారతి, అనంతలక్ష్మి,ఇందిరా అన్ని ఆధారాలతో పెద్దల సమక్షంలో పెట్టిన ప్రత్యర్థి వెంకటేశ్వరరావు రాజకీయ పలుకు బడి ఉపయోగించి రెవెన్యూ అధికారులను తమ పైకి పంపించి వేధిస్తూ, స్థలం ఖాళీ చేసే ఇవ్వకపోతే 145 సెక్షన్ అమలుచేసి తమను 136 పట్టాస్థలం నుండి వెళ్లగొడతామని భయభ్రాంతు లకు గురి చేస్తున్నారని గగోలపెట్టారు. మగ దిక్కులేని ఆడపిల్లనని కూడా చూడకుండా తమకు బాసటగా నిలవలసిన రెవెన్యూ అధికారులు తమను వేధిస్తున్నారని, తమకు న్యాయం చేయవలసిందిగా సోమవారం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కడుపుతో ఉన్న భారతిని తన భర్తని ప్రత్యర్థులు కొట్టారని, గాయాలు కావడంతో పోలీస్ కేసు పెట్టిన నేటి వరకు వారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. తమకు రక్షణ కల్పించి, న్యాయం చేయవలసిందిగా చంటమ్మ, పిల్లలు అధికారులను వేడుకుంటున్నారు.

---

## మేడిశెట్టి నుండి రక్షణ కల్పించండి



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** నిడిగట్ల గ్రామానికి చెందిన మత్స్య సహకార సంఘం లిమిటెడ్ సి-76 సభ్యులు జనసేన పార్టీ నాయకులు మేడిశెట్టి శివరాం నుండి రక్షణ కల్పించాలంటూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆదివారం రాత్రి నిడిగట్ల గ్రామానికి చెందిన దళిత మత్స్య సహకార సంఘం సభ్యులు పోలీస్ స్టేషన్ ఎదుట తమకు న్యాయం చేసి రక్షణ కల్పించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సహకార సంఘం అధ్యక్షుడు గొంతు లక్ష్మణ్ తదితరులు మాట్లాడుతూ నిడిగట్ల మత్స్య సహకార సంఘానికి చెందిన శరబన్న చెరువులో చేపలను ఓసి కులానికి చెందిన యువకులు శనివారం రాత్రి సమయంలో వలవేసి సుమారు 80 కేజీల చేపలను దోచుకెళ్ళారన్నారు. తమ దొంగలను పట్టుకోగా, అదే గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకులు శివరాం వారిని తీసుకువెళ్లిపోయారన్నారు. సమస్యను గ్రామంలో పరిష్కరించు కుందాం అన్న ఉద్దేశంతో శివరాంతో మాట్లాడగా మీకు సమాధానం చెప్పే పని లేదు, చేపలు పడతాం ఏం చేసుకుం టారో చేసుకోండి అంటూ దళితులమని కించపరుస్తూ ఇష్టాను సారంగా మాట్లాడారన్నారు. చేపల దొంగలను శిక్షించాలని, శివరాం నుండి తమకు రక్షణ కల్పించాలని పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. సోమవారం ఈ విషయాన్ని రాజ మహేంద్రవరం ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ధారా వరప్రసాద్, మానేపల్లి జార్జిబెన్ని, కొల్లాటి అబ్బులు, యాళ్ళ రాములు, యాళ్ళ ఆత్మారావు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

- మొదటి వంద రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అనిపించుకుంది
- శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం, చిన్న కొండెపూడి గ్రామం లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఆంధ్రప్రదేశ్ ఉప - ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని గ్రామ ప్రజల సమక్షంలో నిర్వహించారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడిన 100 రోజులలో చేసిన మంచి కార్యక్రమా లని రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, రాజానగరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ & రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి ప్రజలకు వివరించారు. సంక్షేమ కార్యక్రమాలను పటిష్ఠంగా అమలు చేయడమే కాకుండా అభివృద్ధికి సంబంధించి ఏపీ సర్కార్ తీసుకుంటున్న అన్ని నిర్ణయాలకు కేంద్రం పూర్తి మద్దతునిస్తుందని బత్తుల వెల్లడించారు.ఈ సహకారం సత్వర ఫలితాలు సాధించేందుకు వీలుకల్పిస్తుందని బత్తుల అన్నారు. కూటమి ప్రభుత్వం 100 రోజుల్లో వందకు పైగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిందని తెలిపారు. గత సర్కార్ అమలు చేసిన నిర్బంధ, అణచివేత విధానాలకు స్వస్తి చెప్పి ప్రజలకు భావప్రకటనా స్వేచ్ఛను తిరిగి తెచ్చిందని గుర్తుచేశారు. అందుకే కూటమి ప్రభుత్వం మంచిదని బత్తుల మరోసారి స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలకు అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం ఇక మీదట కూడా పనిచేస్తుందని బత్తుల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# క్యూట్ అవికా స్టన్నింగ్ లుక్స్



తెలుగు లో చిన్నారి పెళ్లి కూతురు గా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆ సీరియల్ తో అవికా చిన్న పాప గా పరిచయం అయింది. ఆ సీరియల్ తో వచ్చిన గుర్తింపు కారణంగా టాలీవుడ్ లో ఉయ్యాల జంపాల సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. మొదటి సినిమాలోనే నటిగా మంచి గుర్తింపు సొంతం చేసుకుంది. పైగా ఆ సినిమా కమర్షియల్ విజయాన్ని సొంతం చేసుకున్న కారణంగా వరుసగా ఆఫర్లు వచ్చాయి. హీరోయిన్ గా అవికా కి టాలీవుడ్ లో మంచి గుర్తింపు దక్కి పలు సినిమాల్లో నటించే అవకాశం దక్కింది. కొన్ని కారణాల వల్ల అవికా తక్కువ సమయంలోనే కనిపించకుండా పోయింది. అయితే కాస్త గ్యాప్ తర్వాత అవికా బౌన్స్ బ్యాక్ అయింది. బరువు పెరిగిన అవికా గ్యాప్ లో చాలా బరువు తగ్గి అందరినీ ఆశ్చర్యపరిచింది. రీ ఎంట్రీ లో కుమ్మేస్తాను అనుకున్న అవికా కి నిరాశ మిగిలింది. ఎక్కువ సినిమా ల్లో నటించే అవకాశాలు రాలేదు. తెలుగు లో ఆఫర్లు ఎక్కువ రాక పోవడంతో ఇతర భాషల్లోనూ ప్రయత్నాలు చేసింది. ఇటీవల ఈమె బ్రదర్ సినిమాలో నటించి మెప్పించింది. హీరోయిన్ గానే కాకుండా క్యారెక్టర్ ఆర్టిస్టుగా సైతం నటించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఇటీవల చెప్పుకొచ్చింది. సోషల్ మీడియాలో రెగ్యు లర్ గా తన అందమైన ఫోటోలను అవికా గోర్ షేర్ చేయడం మనం చూస్తూ ఉంటాం. తాజాగా బ్లాక్ అండ్ వైట్ ఫోటోలు షేర్ చేసి మరోసారి అందరి దృష్టిని ఆకర్షించింది. సాధారణంగా బ్లాక్ అండ్ వైట్ ఫోటోలు ఎక్కువ మందికి నచ్చవు. కానీ అవికా బ్లాక్ అండ్ వైట్ లో కనిపించినా వావ్ అనిపించేంత అందంగా ఉంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ స్థాయి అందం కేవలం అవికా కే సాధ్యం అన్నట్లుగా నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో అవికా అందాల ఫోటోలు చూసి వావ్ స్టన్నింగ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఇలాంటి ఫోటో షూట్స్ వల్ల ముందు ముందు మరిన్ని సినిమాల్లో నటించే అవకాశాలు ఈ అమ్మడికి దక్కవచ్చు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అంటూ ఈ ఫోటోలు చూసిన నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

కెరీర్ ఆరం భంలో ఎంత అందంగా అయితే కనిపించిందో ఇప్పుడు అదే అందంతో, క్యూట్ గా స్టన్నింగ్ లుక్ లో అవికా కనిపిస్తోంది. వయసు పెరిగినా ఇంకా రెండు పదుల వయసుకు చేరువ అయిందా అనే అనుమానం కలిగేంత అందం ఈ అమ్మడి సొంతం అనడంలో సందేహం లేదు.

# మెగాస్టార్ కంటే ముందే గిన్నీస్ రికార్డు వీళ్లదే!



మెగాస్టార్ చిరంజీవి మరో అరుదైన గౌరవం దక్కిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది ప్రతిష్టాత్మక పౌర పురస్కారం పద్మవిభూషణ్ ఆయన ఖాతాలో చేరిన వేళ... అరుదైన గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డు కూడా నమోదైంది. 56 చిత్రాలు, 537 పాటలు, 24 వేల స్టెప్పులతో అలరించినందుకు చిరంజీవికి ఈ రికార్డు దక్కింది. మరి మెగాస్టార్ కంటే ముందు గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లోకి ఎక్కింది ఎవరు? ఎంతమంది అంటే ఓసారి వివరాల్లోకి వెళ్లాల్సిందే. ఇందులో హాస్య బ్రహ్మ, కామెడీ కింగ్ బ్రహ్మానందం ఒకరు. సుదీర్ఘ కాలం నుంచి హాస్యనటుడిగా సత్తా చాటుతున్న బ్రహ్మానందం ఈ అరుదైన ఘతన సాధించారు. 1000 కి పైగా సినిమాల్లో నటించినందుకు 2010లో ఆయన పేరును గిన్నిస్ బుక్ లోకి ఎక్కింది. అంతకు ముందు గాన కోకిల పి. సుశీల 17, 695 సోలో, డ్యూయెట్ మరియు కోరస్ బ్యాక్డ్ పాటలు పాడి రికార్డ్ సృష్టించారు. దీంతో ఆమె గిన్నిస్ బుక్ లో స్థానం సంపాదించుకున్నారు. దివంగత గాయకుడు ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం పేరిట ఈ రికార్డు ఉంది. తెలుగు, తమిళ, కన్నడ, హిందీ లాంటి భాషల్లో సుమారు 40 వేలకు పైగా పాటలు పాడారు. అత్యధిక పాటలు పాడిన గాయకుడిగా 2001 లో గిన్నీస్ బుక్ లో స్థానం దక్కించుకున్నారు

సినీ వాయిస్ CINEMA

# ఇది మార్స్ వర్సెస్ వీనస్ లాంటిది మాళవిక



మాళ విక మోహనన్ తమిళ, మలయాళ చిత్ర పరిశ్రమలలో నటించి ఇప్పుడు తెలుగు-హిందీ చిత్రసీమల్లోను సత్తా చాటాలని ఉవ్విళ్లూరుతోంది. ప్రతి భావంతురాలైన నటి సెప్టెంబర్ 20న థియేటర్లలోకి వచ్చిన యాక్షన్-ప్యాక్డ్ మూవీ యుద్రాతో అధికారికంగా బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. రాజా సాబ్ తో త్వరలో టాలీవుడ్ లోను అడుగు పెడుతోంది. తాజా ఇంటర్వ్యూలో మాళవిక పాత్రల ఎంపిక సహా, బాలీవుడ్ లో మొదటి ప్రయత్నం 'యుద్రా' గురించి చాలా విషయాలు చెప్పింది. మాళవిక ఇటీవల ప్రధానంగా తమిళ సినిమాపై దృష్టి సారించినప్పటికీ ప్రస్తుతం తెలుగు ప్రాజెక్ట్‌లో కూడా పని చేస్తోంది. సినిమాల ఎంపిక విధానంపైనా ఇలా వివరించింది, "గతంలో నాకు చాలా సినిమాల్లో నటించే అవకాశాలు వచ్చాయి. కానీ ఘనమైన ప్రకటనల కోసం సంతకం చేయడాన్ని నేను ఎప్పుడూ నమ్మలేదు. నేను ఎల్లప్పుడూ పాత్రతో కనెక్ట్ అవ్వడం లేదా స్క్రిప్ట్‌తో కనెక్ట్ అవ్వడం గురించి ఆలోచించాను" అని తెలిపింది. ఈ తత్వశాస్త్రమే టాలీవుడ్ బాలీవుడ్ లో డిలే అవ్వడానికి కారణమని ఇప్పుడు అర్థం చేసుకోవచ్చు. ఎట్టకేలకు ప్రభాస్ తో రాజా సాబ్, సిద్ధాంత్ తో 'యుద్రా' సరైన ఎంపికలుగా మాళవిక భావించింది. ఈ రెండిటిలోను తనకు నటిగా నిరూపించుకునేందుకు అవకాశం ఉందని భావించిందట. యుద్రాకు ఆమెను ఆకర్షించిన విషయం ఏమిటో కూడా వెల్లడించింది. మాళవిక చిత్ర నిర్మాణ సంస్థ ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్‌కు క్రెడిట్ ఇచ్చింది. నేను మొదట్లో మేకర్స్‌ను ప్రేమిస్తాను. ఎక్సెల్ సంస్థ దిల్ చాహ్తా హై, డాన్, టు లక్ష్య, ఆపై జిందగీ నా మిలేగీ దొబారా వంటి క్రేజీ చిత్రాలను రూపొందించింది. నేను అలాంటి వారితో పని చేయాలను కున్నాను.. ఈ బ్యానర్ వేవ్ లెంగ్త్ నాకు నచ్చింది. ఈ సంస్థలో ఎల్లప్పుడూ మంచి చిత్రాలను నిర్మించారు. అవి వాణిజ్యపరంగా కూడా మంచి ఆదరణ పొందాయి. కాబట్టి అది నాకు పెద్ద ఎర వంటిది.. అని తెలిపింది. సిద్ధాంత్ గల్లీ బాయ్ లో అద్భుతంగా నటించాడు. అతడి ప్రతిభను ఇష్టపడ్డాను కాబట్టి యుద్రాను అంగీకరించాను అని తెలిపింది. ఇది నాకు మంచి ప్రాజెక్ట్ అనిపించింది. తన బాలీవుడ్ అరంగేట్రం గురించి ఉత్సాహంగా ఉద్వేగంగా ఉన్నానని అంది. నేను అనేక విధాలుగా భయాందోళనతో పాటు ఉత్సాహంగా ఉన్నాను. మిశ్రమ భావోద్వేగాలు ఉన్నాయి. మేము చాలా కాలం వేచి ఉన్నాము. కొంత కాలంగా ఈ ప్రాజెక్ట్‌పై పని చేస్తున్నాము. ఇది ఎట్టకేలకు బయటకు వస్తోంది. ఇది నా మొదటి అవుట్ అండ్ అవుట్ బాలీవుడ్ చిత్రం. ఉద్వేగంగా ఉన్నాను. చాలా విషయాలు అనుభూతి చెందుతున్నాను.. అని మాళవిక అంది. మాళవిక భారీ బడ్జెట్ చిత్రాలకు పూర్తిగా కొత్త కాదు. ఇటీవల తమిళ సూపర్ స్టార్ చియాన్ విక్రమ్ సరసన తంగలన్ చిత్రంలో నటించింది. తంగలన్- యుద్రాలో పాత్రలను పోల్చి చూస్తే ఇవి రెండూ పూర్తి భిన్నమైనవి. రెండు ప్రపంచాలు భిన్నమైనవి. తంగలన్‌లో నేను గిరిజన దేవతగా నటించాను. యుద్రాలో నేను సిటీ అమ్మాయిగా నటించాను. ఇది మార్స్ వర్సెస్ వీనస్ లాంటిది. తంగలన్ కోసం తీవ్రమైన శారీరక మేకోవర్ చూపించాను.. జిమ్నాస్టిక్స్ , స్టిక్ ఫైటింగ్ నేర్చుకుంది. అయితే యుద్రా తన హిందీని మెరుగుపర్చాలని కోరింది. ఎందుకంటే మాళవిక ముంబై యాసకు అలవాటు పడాల్సి ఉంది. పలు ప్రాంతీయ పరిశ్రమలలో పనిచేస్తున్నప్పటికీ వారికి బాలీవుడ్ కి పెద్దగా తేడాలు కనిపించలేదు. నేను ప్రత్యేకంగా సూచించగలిగే పెద్ద తేడా ఏమీ లేదు అని తెలిపింది. పేరు వెనక యుద్రాలో సిద్ధాంత్ చతుర్వేదితో కలిసి పని చేయడం గురించి కూడా మాట్లాడింది. యాక్షన్ సీక్వెన్స్‌లలో అతడు ఎంతో శ్రమించాడని తెలిపింది. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మాళవిక విభిన్న శైలులను, ముఖ్యంగా శృంగార చిత్రాలను అన్వేషించాలని తన కోరికను వ్యక్తం చేసింది. నాకు యాక్షన్ చేయడం చాలా ఇష్టం, కానీ అది కొంచెం సాంకేతికంగా ఉంటుంది.

# కళలు, సాంస్కృతిక వారసత్వానికి పెద్దపీట

**సాంస్కృతిక కార్యక్రమాలను మరింత ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం నిర్ణయం**

**రాజమండ్రి ఆనం కళాకేంద్రంలో కూచిపూడి నాట్య ప్రదర్శన కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కళలు, సాంస్కృతిక వారసత్వానికి పెద్దపీట వేస్తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఆదివారం సాయంత్రం రాజమహేంద్రవరంలోని ఆనం కళా కేంద్రంలో శ్రీ లలిత కళ నృత్యనికేతన్ ఆధ్వర్యంలోని భారతీయ నృత్యోత్సవం-13 కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. పోటా పోటీగా అద్భుతంగా కూచిపూడి నృత్యం చేసిన చిన్నారులను మంత్రి అభినందించారు. శుభాశీస్సులు అందించారు. ఆద్యంతం నృత్యోత్సవాన్ని మనసారా తిలకించారు. చిన్నారులతో కలిసి ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వాహకులు మంత్రి కందుల దుర్గేష్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ మన భాష మన కళా సంస్కృతి ప్రాభవం కోల్పోతున్నామన్న నేపథ్యంలో వందలాది మంది చిన్నారులు కూచిపూడి నృత్య ప్రదర్శన చేస్తుంటే మన కళ శాశ్వతంగా అజరామరంగా నిలిచి పోతుందన్నారు. ఇలాంటి సాంస్కృతిక కళలను ప్రోత్సహించడం ద్వారా యువతను మంచి మార్గంలో తీసుకువెళ్లేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇలాంటి కళలకు ప్రభుత్వం తరఫున సాయం అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. వ్యయప్రయాసల కోర్చి ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న నిర్వాహకులకు, వేలాది మంది చిన్నారులకు తర్ఫీదునిస్తున్న గురువులను మంత్రి ప్రత్యేకంగా అభినందించి, ధన్యవాదాలు తెలిపారు.




అద్భుత కళాకారుడిగా ఎదిగి రాజమహేంద్రవరం ప్రాంతానికి కళలు, సాంస్కృతిక పరంగా పేరు తెస్తున్న కళా సేవ విభూషణ్, నాట్య గురువు ఆరవ ఆంజనేయులును మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. కళలకు అత్యంత ప్రాధాన్యమిచ్చే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, స్వతహాగా కళాకారుడైన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో కళలకు పెద్దపీట వేయాలని ఆలోచిస్తు న్నారన్నారు. సాంస్కృతిక రాజధాని, కళలకు కాణాచి, కళా సాంస్కృతిక వారసత్వం అం దించిన రాజమ హేంద్రవరంలో పుట్టడం తన అదృష్టంగా భావిస్తు న్నాను అన్నారు.. అలాంటి ప్రాంతానికి, ఇలాంటి కార్యక్రమాలకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రిగా అతిథిగా రావడం ఆనందాన్ని ఇస్తుందన్నారు. కార్యక్రమంలో నృత్య గురువులు, కార్యక్రమ నిర్వాహకులు, సంగీత నృత్యకళాశాలల అధ్యాపకులు, కూచిపూడి కళాకారులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు టిడిపిలోనే ఉంటాం లేకుంటే రాజకీయాలు మానేస్తాం

- వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కు ఘన సన్మానం
- మీరందరూ గర్వపడేలా ఆదిరెడ్డి కుటుంబం ఉంటుంది
- సన్మానానికి ఘనంగా ఏర్పాట్లు చేసిన వెలమ సంక్షేమ సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపిన సన్మాన గ్రహీత ఆదిరెడ్డి







**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు టిడిపిలోనే ఉంటామని లేకుంటే రాజకీయాలు మానేస్తామని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పేర్కొన్నారు. ఆదివారం జేఎన్ రోడ్ లో ఉన్న చెరుకూరి గార్డెన్స్ కల్యాణ మండపంలో వెలమ సంక్షేమ సంఘం, వెలమ యువత,వెలమ ఉద్యోగ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుకు ఘన సన్మానం జరిగింది.సభా అధ్యక్షత వెలమ సంక్షేమ సంఘం నగర అధ్యక్షుడు కిలపర్తి శ్రీను వహించారు.తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల నుంచి వచ్చిన వేలాదిమంది వెలమ సంఘీయులు, నాయకుల సమక్షంలో ఘనంగా సన్మానం చేశారు. తనకు సన్మానం చేసిన వెలమ సంఘాల ను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో తన కుటుంబాన్ని దారుణంగా రాజకీయంగా వేధింపులకు గురి చేశారని గుర్తు చేసుకున్నారు. మా అన్న నారా లోకేష్ తనను రాజకీయాల్లో వెన్ను తట్టి ప్రోత్సహిస్తున్నారని అన్నారు. మా కుటుంబ సభ్యులు అందరూ చర్చించుకుని ప్రాణం ఉన్నంతవరకు తెలుగుదేశం పార్టీలోనే ఉంటామని లేకుంటే రాజకీయాలు మానేస్తామని తెలిపారు. చేతిలో ఉన్నంతవరకు సంక్షేమం, అభివృద్ధి చేస్తానని లేకుంటే పోరాటం చేస్తామని వివరించారు. ప్రజలందరూ మమ్మల్ని ఆశీర్వదించి ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. వెలమసంఘీలందరూ గర్వపడేలాగా ఆదిరెడ్డి కుటుంబం ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా తన సన్మానానికి లోటు పాట్లు లేకుండా చేసిన వెలమ సంక్షేమ సంఘం నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ తాను రెండు రూపాయలతో రాజమండ్రి వచ్చారని తన జీవితం ఇక్కడే ప్రారంభం అయినట్లు తెలిపారు. తన మామగారు చలుమూరి వెంకటేశ్వరరావు ఆశీస్సులతో తన కుటుంబం రాజకీయంగా అభివృద్ధి చెందిందని తెలిపారు. ఏమీ తెలియని తనకు వ్యాపారం నేర్పించి రాజకీయంగా ఎదిగేలాగా చలుమూరి వెంకటేశ్వర్లు ప్రోత్సహించారని తెలిపారు. ఆదిరెడ్డి శ్రీనివాస్ కు గత ఎన్నికల్లో 67 శాతం ఓట్లు పోలైనప్పటికీ 73 వేల మెజార్టీతో విజయం సాధించారని తెలిపారు. ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ చల్లా శంకర్రావు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు అందరి మనసులు చూరగొన్న వ్యక్తి అని అన్నారు. నాడు చంద్రబాబు నాయుడు మెప్పించి ఆదిరెడ్డి వీర్రాజు అమ్మకు మేయర్ సీటు వచ్చే విధంగా కృషి చేశారని, అనంతరం కోడలు భవాన్ని 2019లో 35 వేల మెజార్టీతో రాజమండ్రి సిటీ ఎమ్మెల్యేగా విజయం సాధించే విధంగా కృషి చేశారని అన్నారు. అలాగే 2024లో ఆదిరెడ్డి వాసు72 వేలు అత్యధిక మెజార్టీతో విజయం సాధించారని పేర్కొన్నారు. ఒకే కుటుంబంలో నాలుగు రాజకీయ ప్రాధాన్యత పదవులు పొందిన కుటుంబం రాష్ట్రంలో ఎక్కడా లేదని వివరించారు. అన్ని కులాలు ఆదరించే విధంగా ఆదిరెడ్డి వాసు శ్రమ పడ్డారని అన్నారు. ఈ కార్యక్రమంలో వెలమ సంఘీయులు పెద్ద ఎత్తున పాల్గొని రాజమహేంద్రవరం అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, ఆర్యాపురం బ్యాంక్ చైర్మన్ చల్లా శంకర్రావు,ఇన్నిస్పేట బ్యాంక్ చైర్మన్ కోళ్ల అచ్చుత రామారావు (బాబు), వెలమ ప్రతినిధులకు పూలమాల, జ్ఞాపికలు,అందజేసి ఘనంగా సన్మానం నిర్వహించి ఈ కార్యక్రమం విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ ఆదిరెడ్డి వీంరాఘవమ్మ, వెలమ యువత అధ్యక్షుడు కొల్లి వెంకట దుర్గాప్రసాద్ (బుజ్జి), కొల్లివెలసి హరిక, చలుమూరి శ్రీనివాసరావు, చల్లా కేశవ్,చల్లా బాలమురళీకృష్ణ, సప్పా వెంకటరమణ,వెలమ యువత కార్యదర్శి యాళ్ళ ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం,అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్రంలో సుపరిపాలన



గురజాల ఎమ్మెల్యే యరపతినేని

**గురజాల, విశ్వం వాయిస్ న్యూస్:** పేద ప్రజల సంక్షేమంతోపాటు, అభివృద్ధి కూడా ధ్యేయంగా రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం సుపరిపాలన సాగిస్తున్నదని గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తి అయిన సందర్భంగా ఇప్పటివరకు అమలు జరిగిన సంక్షేమ పథకాల గురించి వివరించేందుకు గురజాల పట్టణంలోని రామాలయం సెంటర్ లో "ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన భారీ బహిరంగసభలో ఎమ్మెల్యే యరపతినేని మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ఒకేసారి వెయ్యి రూపాయలు సామాజిక పింఛన్లు పెంచిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలకు అనుగుణంగా పరిపాలన అందిస్తూ, అభివృద్ధి పథంలోకి పరుగులు పెడుతున్న "మంచి ప్రభుత్వం ఇది' అన్నారు. విజయవాడలో వరదల సమయంలో స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పదిరోజుల పాటు బాధితులకు అందుబాటులో ఉండి వరద ప్రాం తాల్లో ముమ్మరంగా సహాయక చర్యలు చేపట్టి బాధి తులను ఆదుకున్నారన్నారు. ఈ సభలో గురజాల ఆర్డీవో రమణాకాంత్ రెడ్డి, తాహసిల్దారు నగేష్, ఎంపీడీవో ఫణికుమార్, గురజాల నగర పంచాయతీ కమిషనర్ చెన్నయ్య, తెలుగుదేశం నాయకులు పులుకూరి కాంతారావు, జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, పాతూరి రామకృష్ణ, పోటు నాగేశ్వరరావు, జాస్తి ప్రకాష్ జనసేన నాయకులు కటకం అంకారావు, బడిదల శ్రీనివాసరావు, ఉప్పిడి నరసింహారావు, అన్ని శాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No3-168, Pedda Brahmangarveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin533346. Ph:9246033999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No 9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com